ప్రజాశక్తి
శనివారం 31 మే 2025
5
కర్నూలు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్

కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి

- మంత్రి టిజి భరత్ - కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టర్

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో అందించే వైద్యం రోగులకు అందేలా చూడాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కర్నూల్ లోని ప్రభుత్వ అతిథి గృహంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై మంత్రి టిజి.భరత్ సమీక్ష నిర్వహించారు. మంత్రి టిజి.భరత్ మాట్లాడుతూ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, రోగులు , పేషెంట్ అటెండెంట్లు , ఆసుపత్రికి వచ్చే ప్రజల కోసం గుర్తించిన పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. అత్యవసర ప్రాంతాల నుండి వార్డులకు ఇతర క్లిష్టమైన ప్రాంతాలకు ట్రాలీలు, వీల్‌చైర్‌ల కదలిక కోసం ప్రత్యేకంగా అంతర్గత రోడ్లను మెరుగుపరచడానికి సూచనలు జారీ చేశారు. ఆసుపత్రిలోకి రావడానికి 2వ గేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో ప్రాధాన్యతా ప్రాతిపదికన ఆక్సిజన్ పైపులైన్ల నిర్వహణను నిర్ధారించాలని, ఏదైనా లీకేజీ నోటీసు ఉంటే సరిదిద్దడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంసిహెచ్ బ్లాక్‌లో కఠినమైన సందర్శకుల విధానాన్ని ప్రారంభించాలన్నారు. సాధారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ కఠినమైన వ్యర్థాల నిర్వహణ సరిగ్గా చేయాలన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్లోని లేఔట్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆర్టికల్చర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి డిజిటలైజేషన్ ఒపి, ఐపి, ఫార్మసీ, డయాగ్నోసిస్, డిశ్చార్జ్ సారాంశం వంటి ఆసుపత్రి డిజిటలైజేషన్‌ను మెరుగుపరచడానికి, అధునాతన సాఫ్ట్‌వేర్‌లను స్వీకరించడం ద్వారా సంవత్సరం చివరి నాటికి దానిని పూర్తిగా కాగితరహితంగా మార్చాలన్నారు. ఏదైనా పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, ఆర్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

దేశ సమైక్యతను కాపాడండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-పత్తికొండ

ఉగ్రవాదాన్ని తరిమేద్దామని, మత సామరస్యాన్ని, దేశ సమైక్యతను కాపాడుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం పత్తికొండ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్ నుండి సమైక్యత యాత్రను నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి .రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని విమర్శించారు. దేశంలో మతసామరాస్యాన్ని, లౌకికవాదం, ప్రజాస్వామ్యం పూర్తిగా నశిస్తుందని, ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు, దళితులు ,ముస్లిం మైనార్టీల పై దాడులు దౌర్జన్యాలు పేట్రేగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి మండల కార్యదర్శి నాగరాజు ,కాంగ్రెస్ మండల నాయకులు మహమ్మద్‌బాష, సిపిఐ మండల కార్యదర్శి రాజ సాహెబ్, మైనార్టీ సంఘం నాయకులు కపిల్ ఇబ్రహీం, కెవిపిఎస్ నాయకులు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, గిరిజన సంఘం నాయకులు భాస్కర్ నాయక్, దళిత సమాఖ్య నాయకులు శ్రీను,సర్పంచుల సంఘం నాయకులు కేశవరెడ్డి, ఫర్టిలైజర్స్ సంఘం నాయకులు గాంధీ రెడ్డి ,సిపిఎం మండల నాయకులు దస్తగిరి, రంగారెడ్డి, గోపాల్, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి కాశన్న ,ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రవిచంద్ర , వైసిపి నాయకులు బనగాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు

- రూ.1.61 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్ పారిశ్రామికవాడలో నెలకొల్పే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.61 కోట్లకు ఆమోదం తెలిపిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 17 క్లెయిమ్స్ కు రూ. 1,57,50,166, వడ్డీ రాయితీ కింద ఒక క్లెయిమ్ కు రూ. 13,813, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద ఒక క్లెయిమ్‌కు సంబంధించి రూ 36,663, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ క్రింద 5 క్లెయిమ్స్‌కు సంబంధించి రూ.3,35,265 లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌ఫర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్‌పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 9 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని ఇని ఆదేశించారు..టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆరా తీశారు. ల్యాండ్ లెవెలింగ్, ముళ్ళ పొదల తొలగింపు పూర్తయిందని, సోమవారం మెటీరియల్ వస్తోందని ఎపిఎంఐపిడి కలెక్టర్‌కు వివరించారు. ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు దేవనకొండ మండలం ఈదుల దేవర బండ గ్రామంలో 10 ఎకరాలను కేటాయించామన్నారు. ఎపిఐఐసి ఆధ్వర్యంలో ఇందులో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఇందుకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎపిఐఐసి జడ్ఎంను ఆదేశించారు. బనవాసి టెక్స్టైల్ పార్కులో త్వరితగతిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎంను ఆదేశించారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఎపిఐఐసి జడ్ఎంను అడిగి తెలుసుకున్నారు.. 70 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు. జూలై లోపు పైపులైన్ నిర్మాణపు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. దూపాడు - బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాట్లు భూసేకరణ చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నీటి సరఫరాకు సంబంధించి ఎస్టిమేట్స్ వేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్‌ఛార్జి జిఎం అరుణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎపి ఎంఐపి పిడి ఉమా దేవి, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి, ఎస్టి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించాలని

జాతీయ రహదారి దిగ్బంధం

- వాహనాలు రాకపోకలు నిలిపివేత - పోలీసులకు ప్రజాసంఘాల నాయకులకు తోపులాట
- తహశీల్దార్ హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పూడిచెర్ల మెట్ట నుండి గార్గేయపురం వరకు రోడ్డు పనులను ప్రారంభించాలని, పైప్ లైన్‌లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం చేశారు. పూడి చర్ల గ్రామ సమీపంలోని ఉన్న రహదారిపై గ్రామస్తులు రైతులు గంటకు పైగా వాహనాలను నిలిపివేసి ఆందోళన తెలిపారు. వెంటనే అక్కడికి ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్ తన సిబ్బందితో చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని నిరసన విరమింపజేయాలని కోరారు. ప్రజా సంఘాల నాయకులకు పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. అధికారులు వచ్చి తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రకటన చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ పోలీసులకు తెలిపారు. ఎస్ఐ సునీల్ కుమార్ వెంటనే తహశీల్దార్ విద్యాసాగర్ కు సమాచారాన్ని చేరవేశారు. అక్కడికి తహశీల్దార్ హుటాహుటిన చేరుకొని ప్రజాసంఘాల నాయకులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు పనుల ప్రారంభానికి సంబంధించి తహశీల్దార్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి విషయాన్ని తెలిపారు. మూడు రోజుల్లో ఒక పనులను ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. అలాగే రైతులకు నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించి ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కు ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేక పోయారు. ఈ సమస్యను కూడా త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ విద్యాసాగర్ ప్రజా సంఘాల నేతలకు తెలిపారు. తహశీల్దార్ హామీతో వెంటనే రహదారిదిబ్బంధనం కార్యక్రమాన్ని విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా జి.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్, ప్రజాసంఘాల నాయకులు బి వెంకటేశ్వర్లు, వి సుధాకర్, టి మల్లేష్, టి.సూర్యనారాయణ. రామకృష్ణ, మాసుంబాష పాల్గొన్నారు. జి రామకృష్ణ మాట్లాడుతూ ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి ఓర్వకల్ పరిశ్రమల హబ్ కోసం నీటి పైపులైన్ గార్గేయపురం, కేతవరం, పూడిచర్ల గ్రామాల మీదగా వెళుతుందన్నారు. పైప్‌లైన్ వెళ్లే సందర్భంగా ఎటువంటి భూ సేకరణ ప్రక్రియని పాటించకుండా రైతుల ఆమోదం లేకుండా విచ్చలవిడిగా భూములన తవ్వారన్నారు. మట్టి దిబ్బలను నేటికీ రైతుల పొలాల్లో అట్లాగే ఉంచి రైతులకు తీవ్రంగా నష్టం చేస్తున్నారన్నారు. పనులు పూర్తయినప్పటికీ ఇంతవరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదని, తక్షణమే రైతుల ఖాతాల్లో న్యాయమైన నష్టపరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న పూడిచర్ల నుండి కేతవరం మీదుగా గార్యపురం వరకు రోడ్డు పనులను ప్రారంభించాలన్నారు. తక్షణమే తహశీల్దార్ ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే మరోసారి ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బుగ్గ రాముడు, రేమట సుబ్బరాయుడు, వెంకట స్వామి గఫూర్ మియ్య, వెంకటరమణ ,మద్దిలేటి వెంకటేశ్వర్లు , మధుసూదన్ బాబు, లక్ష్మీనారాయణ ,శివకుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు

కార్మికుల హక్కుల కోసం పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

సిఐటియు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 55వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా (కొత్త బస్టాండ్) కార్మికకర్షక భవన్ లో సిఐటియు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్. నరసింహులు అధ్యక్షతన చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ సిఐటియు జెండాను ఆవిష్కరణ చేశారు. పిఎస్. రాధాకృష్ణ , నగర నాయకులు టి రాముడు మాట్లాడుతూ సిఐటియు కార్మిక సంఘం 1970 మే 30న కార్మికుల కోసం ఐక్యత పోరాటం అనే నినాదంతో సిఐటియు కార్మిక సంఘం ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, పని భద్రత కార్మికుల సంక్షేమంకోసంరాజీలేనిపోరాటం చేస్తుందన్నారు. భారతదేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా అభివృద్ధి చెంది కార్మికులకు రక్షణ కవచంగా ఉందన్నారు. పాలించే ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకువస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా సిఐటియు నికరంగా నిలబడి కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపైన కార్పొరేట్ శక్తులపై నిరంతర పోరాటం చేస్తుందన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు కార్మిక వర్గం ప్రతిజ్ఞ పునాలని అన్నారు . హమాలీ, ఆటో, ఆశ, అంగన్వాడి, భవన నిర్మాణ, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ మొదలగు కార్మిక వర్గం అందరూ ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచడం కోసం జులై 9న దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు విజయుడు, బతకన్న, వేర్ హౌస్ హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.మల్లికార్జున ,విష్ణుమూర్తి యూనియన్ నాయకులు చెన్నయ్య, సామేలు, టికె. మధు ,ఇసాక్, జయన్న, మద్దిలేటి ,మునేంద్ర పాల్గొన్నారు.

సిఐటియు ఆవిర్భావ ధినోత్సవంలో మాట్లాడుతున్న పిఎస్ రాధాకృష్ణ

కర్నూలు హాస్పిటల్ : కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్. సాయిబాబా కోరారు. శుక్రవారం సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కల్లూరు ఎస్టేట్లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్టేట్ హమాలీస్ అడ్డా దగ్గర ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు ఉపాధ్యక్షులు కె.ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల ఉద్దేశించి సిఐటియు న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయి బాబా ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్లు మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సంఘం సిఐటియు అని సిఐటియు 1970 మే 30న కార్మిక సంఘముగా ఏర్పడిందని సిఐటియు ఆవిర్భావం నుంచి కార్మిక, కర్షక ప్రజా ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. కార్యక్రమంలో ఎస్టేట్ హమాలిస్ యూనియన్ మేస్త్రి గోవిందు, కె. మహేష్, మారెన్న, అంజి వెంకటేశ్వర్లు రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ మేస్త్రి శివన్న, మాదన్న హమాలీలు పాల్గొన్నారు.

గూడూరు: ఐక్యత పోరాటం ద్వారా కార్మిక కర్షక రాజ్యస్థాపనే సిఐటియు లక్ష్యంమని సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ అన్నారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గూడూరులో సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను జె.మోహన్ ఆవిష్కరించారు. హమాలి కార్మిక సంఘం నాయకులు మద్దిలేటి, మధు, సుంకన్న, గోపి, అంజి, శేఖర్, ఆటో కార్మికులు శేఖర్, భగవాన్ దాస్, హమాలీ ఆటో కార్మికులు పాల్గొన్నారు

సిఐటియు ఆవిర్భావ ధినోత్సవంలో పాల్గొన్న ప్రభాకర్, సిహెచ్ సాయిబాబ , తదితరులు

వైసిపి వారికి జైలు, బెయిలే గతి

-టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : రాష్ట్రంలో వైసిపి వారికి జైలు, బెయిలు తప్ప రాజకీయంగా చేసేదే ఉండదని టిడిపి జిల్లా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి అన్నారు. టిడిపి కడపలో మే 27,28,29 తేదీలలో జరిగిన మహానాడు గతంలో ఎన్నడూ లేని విధంగా పూర్తిగా విజయవంతమైయిందని చివరి రోజు జరిగిన భహిరంగ సభ నభూతో నభవిష్యత్ అన్నట్లు జరిగిందని చెప్పారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రణాళికా బద్దంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి మహానాడు విజయవంతానికి ఎనలేని కషిచేశారన్నారు. ఈ మహానాడుకు కర్నూలు జిల్లా నుండి కూడా అంచనాలకు మించి నాయకులు, కార్యకర్తలు హాజరై జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని, వారందరికీ కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా తెలుగుదేశంపార్టీ తరుపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. టిడిపి జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, వై. నాగేశ్వరరావుయాదవ్, కె. నాగేంద్ర, ఈశ్వర్,సి. రవికుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొంతమంది వైసిపి నాయకులు వెన్నుపోటు దినం నిర్వహించాలని నిర్ణయించుకున్నారన్నారు. దానికంటే ముందుగా వివేక బాబాయ్ గొడ్డలిపోటు దినం నిర్వహించి, ద్రోహులెవరో తేల్చాలన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ ఎందుకు నిగ్గుతేల్చలేదని ప్రశ్నించారు. కడప మహానాడుతో బెంబేలెత్తిపోయిన జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ దాక్కున్నారో వైసిపి వారికి దిక్కుతోచడం లేదన్నారు. ఇంకా సిగ్గులేకుండా వైసిపి వారు మేకపోతు గాంభీర్యన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు అధికార మదంతో చేసిన పాపాలకు శిక్షలు అనుభవిస్తున్నారన్నారు. రోజుకొకరు జైలకు, కోర్టు చుట్టూ బెయిళ్ల కోసం ప్రదక్షణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇక వైసిపికి నాయకులకు జైలు, బెయిలు తప్ప, రాజకీయ జీవితం శూన్యమని, ప్రజాజీవనంలోకి రావడం కళ్ల అని అన్నారు.


మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

అంకిత భావం ఆమె నైజం

-నిబద్ధతతో 42 ఏళ్లు సేవలు -వృత్తికి న్యాయం చేసిన ఉపాధ్యాయురాలు కళావతి

పజాశక్తి-కర్నూలు క్రైమ్

నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు ఆమె మారుపేరుగా నిలుస్తుంది. 42 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో ఏ ఒక్క మచ్చ లేకుండా వివాదరహిత ఉపాధ్యాయురాలుగా విద్యారంగంలో సేవలు అందిస్తూ వస్తున్న ఆమె ఎవరో కాదు చదువులమ్మ కళావతి. ఆమె ఉద్యోగ విరమణ సందర్భంగా కొన్ని వివరాలు..

కళావతి దేవనకొండ మండలం, తెర్నేకల్లు గ్రామంలో సమాధానమ్మ, జీవరత్నం దంపతులకు జన్మించారు. తన బాల్యం, విద్యాభ్యాసం ఆ గ్రామంలోనే కొనసాగించారు. 1979లో 10వ తరగతి పూర్తి చేసి ఇంటర్ కర్నూలు సెయింట్ జోసెఫ్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం చిత్తూరు జిల్లా, కార్వేటినగరంలో టిటిసిని పూర్తి చేశారు. తండ్రి జీవరత్నం మొదటి నుంచి అభ్యుదయ వాదిగా ఉంటూ ప్రజా నాయకుడిగా ఆ గ్రామంలో పేరుపొందడంతో పాటు విద్య పట్ల విద్యాభివృద్ధి పట్ల ఎంతో ఆసక్తి కలిగి ఉండేవారు. తన కూతురు విద్య పట్ల ప్రోత్సాహాన్ని అందించి చదివించారు. 1991 లో రత్నంయేసేపుతో వివాహం చేశారు.

విద్యను విస్మరించని వనిత : విద్య నిరంతర అధ్యయనం అని విశ్వసించే తన భర్త రత్నయేసేపు విద్యాభ్యాసాన్ని కళావతి కొనసాగించేలా సహకారం అందించారు. అందులో భాగంగా డిగ్రీ, ఎంఎ, బిఇడి, జీవో ఈవో డిపార్ట్మెంటల్ పరీక్షలను రాసి విజయం సాధించారు.

ఉద్యోగ ప్రస్థానం ఇలా: 1984లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా గోనెగండ్ల మండలం, గంజహళ్లిలో నియామకమయ్యారు. ఆపై పగిడాల మండలంలోని ఆంజనేయ నగరు, ఎల్లాల, ముచ్చుమర్రి, పగిడాల మెయిన్ స్కూల్‌లో వరుసగా సేవలందిస్తూ 2006 వరకు విధులు నిర్వర్తించారు. 2006లో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలుగా పదోన్నతిపై

తుగ్గలి మండలంలోని రాంపల్లి ఎంపీ యూపీ స్కూల్లో చేరారు. 2009లో వెల్దుర్తి జడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్ పాఠశాలకు బదిలీ అయ్యి, 2017 వరకు విధులు నిర్వర్తించారు. అనంతరం బదిలీపై నందికొట్కూరు మండలం, వడ్డేమానుకు బదిలీపై వెళ్లి ఆరేళ్లపాటు సేవలందించారు. 2023లో కర్నూలు మండలం, మిల్ట్రీ కాలనీ జడ్‌పిహెచ్‌ఎస్‌కు బదిలీపై వచ్చి నేటి వరకు సేవలందిస్తూ వచ్చారు. నేడు పదవీకాలం పూర్తి కావడంతో విధులనుంచి విరమణ పొందనున్నారు. తన ఉద్యోగ ప్రస్థానంలో తన భర్త రత్నంయేసేపు, తన తండ్రి జీవరత్నం సహాయ సహకారాలు మరువలేనివని, వారే తనకు స్ఫూర్తి అని చెప్పారు. ఆమె కుమారుడు గౌతమ్ కుమార్, బిటెక్ పూర్తిచేసి ఎస్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుమార్తె బెంగళూరులోని ఐబిఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తన ఉద్యోగ ప్రస్థానం ఎన్నో అనుభవాలను, అనుభూతులను ప్రసాదించిందన్నారు. తనకు సహాయ సహకారాలు అందించిన తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ఉద్యోగ విరమణ జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబంతో హాయిగా గడపాలని కోరుకుందాం.

కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి

అధికారికంగా ఉత్తర్వులను ఇచ్చిన బ్యాంక్ సిఇఒ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కడిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జులుగా రాష్ట్ర వ్యాప్తంగా జాయింట్ కలెక్టర్లు వ్యవహరించేవారు. వారి స్థానంలో ప్రభుత్వం 13 జిల్లా సహకార బ్యాంకులకు చైర్మన్‌లను నియమించింది. అందులో భాగంగా కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నిక అయిన డి.విష్ణువర్ధన్ రెడ్డి కి శుక్రవారం ఆయన నివాసంలో ఉత్తర్వుల కాపీ అందించి పూల మొక్కను అందించిన కెడిసిసి బ్యాంక్ సిఇఒ పి.రామాంజనేయులు, అప్కాబ్ డిజిఎం విజయ్ కుమార్ లు ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికయిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేశులు

సమైక్యతా ర్యాలీని విజయవంతం చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - మంత్రాలయం

పహల్గాం దాడుల్లో 26 మంది పర్యాటకులను బలిగొన్న ఉగ్రవాద దాడికి నిరసనగా నిర్వహించే సమైక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వెంకటేశులు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూరంతో హిందువుల మనోభావాలతో లబ్ధి పొందేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని విమర్శించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపినా ముస్లింలను లక్ష్యంగా చేస్తూ మతోన్మాద రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ప్రతి భారతీయుడు ఖండించాలని కోరారు. కులం, మతం, జాతి భేదం లేకుండా సమాజంలో ఉన్న అన్ని తరగతుల ప్రజల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే సమైక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు హెచ్.జయరాజు, ప్రాణేష్, ఆంథ్రయ్య, లక్ష్మన్న, దస్తగిరి పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమానికి దిక్సూచి సిఐటియు

- మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న రాముడు

కార్మిక ఉద్యమానికి దిక్సూచి సిఐటియు అని మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు తెలిపారు. శుక్రవారం సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ రాముడు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో అనతి కాలంలోనే సిఐటియు కార్మిక, ఉద్యోగ, కర్షకుల సమస్యలపై రాజీలేని ఉద్యమాలు నడిపిందని కొనియాడారు. 1991లో కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు అమలు చేయడంతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల హక్కులు కాలరాసే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో రాజీలేని ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ చట్టాలను తెచ్చిందని, వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. సిఐటియు, ఎఐకెఎస్, చేనేత నాయకులు జె.నాగరాజు, పి.రాజు, బి.శేకన్న, కృష్ణ, రవికుమార్, ఆంథోని, రాజు, ఎం.అబ్దుల్లా పాల్గొన్నారు.

యోగా సాధనతోనే ఆరోగ్యం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - హొళగుంద

హొళగుందలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

యోగా సాధనతోనే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని ఎంపిడిఒ విజయ లలిత, ఎంఇఒలు జగన్నాథం, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సిహెచ్ఒ చంద్ర శేఖర్ తెలిపారు. యోగా, ఫిట్‌నెస్ విభాగం ఆధ్వర్యంలో యోగాంధ్ర-2025లో భాగంగా శుక్రవారం యోగా విద్యపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రోజూ ఉదయం, సాయంత్రం యోగాసనాలు వేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు రామదాసు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు

- ఎఒ జయలక్ష్మి

ప్రజాశక్తి - చిప్పగిరి

సబ్సిడీ కింద వేరుశనగ విత్తనాలు పొందే రైతులకు అందుబాటులో ఉన్నాయని ఎఒ జయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడారు. మండలానికి 15 క్వింటాళ్ల కె6 రకం వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఒక క్వింటానికి మొత్తం ధర రూ.9,300 సబ్సిడీ ధర రూ.3,720 పోను రూ.5,580 చెల్లించి వేరుశనగ విత్తనాలను పొందవచ్చని చెప్పారు. 80 క్వింటాళ్ల కంది, రెండు క్వింటాళ్ల కొర్రలు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్లు సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని, కావాల్సిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎఇఒ రమాదేవి, అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోహర్ పాల్గొన్నారు.

రహదారులు అధ్వానం...

- ప్రయాణం ఇబ్బందికరం

ప్రజాశక్తి - ఆస్పరి

యాటకల్లు దగ్గర తారుపోయి కంకర తేలిన రోడ్డు

ప్రజలు నిత్యం ప్రయాణించే గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. మట్టి రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి చేశారు. తారు లేచిపోయి కంకర తేలి గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో వాహనదారులు ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని యటకల్లు గ్రామం నుంచి కైరుప్పల గ్రామం మీదుగా ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతింది. ఈ మార్గంలో కలపరి, దొడగొండ, బైలు పత్తికొండ, కైరుప్పల, కారుమంచి, బనవనూరు గ్రామాలకు చెందిన ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. డి.కోటకొండ మట్టి రోడ్డు కూడా వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా గుంతలు పడ్డాయి. అత్యవసరంగా ఆదోనికి రోగులను తీసుకుపోవాలన్నా, ఆ గ్రామానికి అంబులెన్స్ వెళ్లాలన్నా అతి కష్టం మీద వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొగలగల్లు, తురువగల్లు గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్డు కూడా గుంతలు పడడంతో వాహన చోదకులు ప్రయాణం సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక గ్రామస్తులు అలానే నడక సాగిస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక పంపాం

- వెంకటేశ్వర్లు, పిఆర్ ఎఇ, ఆస్పరి

మండలంలోని ఆయా గ్రామాల్లో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయడానికి గతంలోనే నివేదిక పంపించాం. కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉంటే బిటి రోడ్డు, కిలోమీటర్ కంటే తక్కువ దూరం ఉంటే మట్టి రోడ్డు వేసేందుకు ప్రతిపాదన పంపాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే రహదారులకు మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకుంటాం.

4న వెన్నుపోటు దినోత్సవం, నిరసన

- వైసిపి ఇన్‌ఛార్జి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో అమలు చేయలేని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పిన కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వైసిపి ఇన్‌ఛార్జి బుట్టా రేణుక కోరారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినోత్సవంపై కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక, మున్సిపల్ చైర్మన్ రఘు, వైసిపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు వై.రుద్రగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కెఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి మాట్లాడారు. ఎన్నో హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలం గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

వక్ఫ్ సవరణ చట్టం ముస్లింలకు ప్రమాదకరం

ప్రజాశక్తి - హొళగుంద

వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు ప్రమాదకరమని ఎస్‌డిపిఐ ఆలూరు తాలూకా ఇన్‌ఛార్జి అబ్దుల్ హమీద్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్‌బి ఫంక్షన్ హాలులో ఎస్‌డిపిఐ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి అబ్దుస్ సుభాన్, జహీర్ హాఫిసాబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వక్ఫ్ సవరణ చట్టం భారత రాజ్యాంగానికి విరుద్ధమని, ఈ చట్టం ద్వారా మైనారిటీలైన ముస్లింలకు కలిగే నష్టాలను వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, న్యాయం, రక్షణ, సమానత్వం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందు వరుసలో ఉండి పోరాడాలని కోరారు. అసెంబ్లీ ఉపాధ్యక్షులు సలాం, కార్యదర్శి హఫీజ్, సభ్యులు ఫజిల్, అస్లాం, హరూన్, అల్లాబకాష్, రహమతుల్లా పాల్గొన్నారు.

అంకిత భావంతో విధులు నిర్వర్తించాను

- బారికి మణెప్ప

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగంలో చేరిన నాటి నుంచి విధుల పట్ల అంకితభావంతో పని చేస్తూ ఎల్ఐసి పురోగతికి అహర్నిశలు కృషి చేశానని ఆదోని ఎల్ఐసి బ్రాంచి సీనియర్ మేనేజర్ బారికి మణెప్ప తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. నరసమ్మ, లక్ష్మయ్య దంపతులకు 1965 జూన్ 1 ఆదోనిలో పుట్టామని తెలిపారు. సొంత గడ్డపైనే ఉద్యోగ విరమణ పొందడం ఆనందంగా ఉందని చెప్పారు. 1988 నవంబర్ 11న ఎల్ఐసిలో డిఒటిగా ఉద్యోగంలో చేరామన్నారు. 1989 నుంచి 1999 వరకు అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి లభించిందని తెలిపారు. నెల్లూరు జిల్లా నాయుడుపేట, కడప డివిజన్‌లోని బనగానపల్లె, డోన్ ప్రాంతాలలో 1999 నుంచి 2009 వరకు ఎబిఎంగా బాధ్యతలు నిర్వహించామన్నారు. 2009 నుంచి 2013 వరకు కర్ణాటక రాయచూరు డివిజన్‌లో బళ్లారి, సిరుగుప్ప, కడప జిల్లా మైదుకూరు ప్రాంతాల్లో బ్రాంచి మేనేజర్‌గా విధులు నిర్వర్తించామని తెలిపారు. 2022లో సీనియర్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి పొంది హైదరాబాద్ డివిజన్‌లోని వనపర్తి బ్రాంచిలో విధులు నిర్వర్తిస్తూ సొంత గడ్డ అయిన ఆదోనికి 2024 మే 5న ఆదోని సీనియర్ బ్రాంచి మేనేజర్‌గా వచ్చామని చెప్పారు. 2025 మార్చి 31 వరకు వ్యాపార పరంగా కడప డివిజన్‌లోనే ఆదోని బ్రాంచిని మొదటి స్థానంలో నిలిపామన్నారు. ఏజెంట్లు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఉద్యోగుల సహకారంతో వ్యాపార పరంగా ఎల్ఐసిని పురోగతి దశలో నడిపించామని తెలిపారు. పుట్టి పెరిగిన ఊరిలోనే సీనియర్ బ్రాంచి మేనేజర్‌గా విరమణ పొందడం ఆనందంగా ఉందని చెప్పారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చెట్నిహల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు... చెట్నిహళ్లి గ్రామానికి చెందిన కురువ రాముడు (60) పొలం పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. ఆదోనికి చెందిన పాండురంగడు, రాంపురం గ్రామానికి జోల రఘులు ద్విచక్ర వాహనంపై మంత్రాల యం నుంచి మాధవరం వైపు బయల్దేరారు. జాతీయ రహదారిపై ఎక్కుతున్న కురువ రాముడి వాహనాన్ని ఢీకొట్టారు. కురువ రాముడు తల పగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పాండురంగ, జోల రఘుకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం, క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దేశ సమైక్యతను కాపాడదాం

- వామపక్షాలు, ప్రజాసంఘాల పిలుపు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దేశ సమైక్యతను, సమగ్రతను, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడదామని, ఉగ్రవాదాన్ని తరిమికొడదామని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలో వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, సోమప్ప సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్ మీదుగా ర్యాలీ సాగింది. అనంతరం సోమప్ప సర్కిల్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు పి.గోవిందు, సత్తెన్న, రాజు, రాముడు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉగ్రవాదం పేరుతో మతతత్వాన్ని రెచ్చగొడుతోందని విమర్శించారు. ఉగ్రవాద నిర్మూలన కోసం దేశ ప్రజలంతా ఒక్కటిగా ఉన్నారని తెలిపారు. ఉగ్రవాదం పని పట్టకుండా, ఉగ్రవాదులను అణిచివేయకుండా, అమెరికా జోక్యంతో ఉగ్రవాదంపై పోరును ఆపివేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఉగ్రవాదం పేరుతో ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడం ప్రజలకు ఏం ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. దేశ సార్వభౌమాధికారంలో అమెరికా జోక్యం ఎందుకన్నారు. ఇప్పటికే అమెరికా భారతదేశంపై సుంకాలు విధిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీసిందని విమర్శించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ భారతదేశ ఉగ్రవాద విషయంలో జోక్యం చేసుకుంటే మోడీ నోరు మెదపడం లేదని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడుల తర్వాత ఉగ్రవాదాన్ని మరింత రెచ్చగొట్టే విధంగా మోడీ అనుచర గణం ప్రచారం చేయడాన్ని ఆపాలని కోరారు. కల్నల్ సోఫియా ఖురేషిని ఉగ్రవాదుల సోదరిగా మధ్యప్రదేశ్ మంత్రి ప్రచారం చేయడం సిగ్గు చేటమని తెలిపారు. ఇది అత్యంత దారుణమన్నారు. ఉగ్రవాదం పేరుతో భారత దేశంలోని మైనార్టీ వర్గాలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఉగ్రవాదం పేరుతో మతోన్మాదాన్ని పెంచి దాన్ని ఎన్నికల్లో ఓట్ల రూపంలో మార్చుకోవాలనే బిజెపి పన్నాగాన్ని తిప్పికొడతామని తెలిపారు. మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి మోడీ మాటలు నమ్మి రాష్ట్రానికి అన్యాయం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సిపిఎం నాయకులు లక్ష్మీ నరసయ్య, సురేష్, కృష్ణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి తిమ్మన్న, చర్మకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆంతోని, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బాలరాజు, రైతు కూలీ సంఘం ఎల్లప్ప, రైతుసంఘం నాయకులు అబ్దుల్లా, బజారి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

మహారాజశ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.149/2019

యం.కె.మురళీమోహన్ ... వాది

-వర్సెస్-

సయ్యద్ కౌసర్‌పాష ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

సయ్యద్ కౌసర్‌పాష తండ్రి అన్వర్‌పాష,
వయస్సు 50 సంవత్సరాలు,ముస్లిం,
రియల్ ఎస్టేట్ వ్యాపారం,ప్లాటు నెం.401,
ఇందిరాకీలాద్రి అపార్టుమెంటు, పూలబజార్, కర్నూలు

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి ప్రామిసరీ బాకీ బాపత్తు దావా మొత్తము ముందు వడ్డీ,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు.ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 08-7-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 08-07-2025

టి.ఈశ్వర్‌బాబు,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.611/2024

కె.శేఖర్‌రెడ్డి ... వాది

-వర్సెస్-

1.కె.రామిరెడ్డి
2.కె.నరసింహారెడ్డి ... ప్రతివాది

ఒకటవ ప్రతివాదికి దావా సమన్లు

డి.1.కె.రామిరెడ్డి తండ్రి కె.అయ్యపురెడ్డి,
కోమరోలు గ్రామం,ఓర్వకల్లు మండలం,
కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది తనకు రావలసిన ఆస్థిభాగ పరిష్కార నిమిత్తము ప్రతివాదులైన మీపైన దావా దాఖలు చేసినాడు.ఇందులో మొదటి ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 18-7-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 18-07-2025

ఎ.వి.సుబ్రమణ్యము,
యెదిరె.శ్రీనివాసులు,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

రైతులకు సబ్సిడీ విత్తనాలందించాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య

ప్రజాశక్తి - కౌతాళం

ప్రభుత్వం అన్ని రకాల సబ్సిడీ విత్తనాలనూ రైతులకు అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లాలో ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంతవరకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయకపోవడం వల్ల రైతులు రకరకాల కంపెనీల నుంచి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి కల్తీ పత్తి విత్తనాలు రైతులకు విక్రయిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారులు అప్రమత్తమై కల్తీ విత్తనాలను అరికట్టి రైతులకు వెంటనే వేరుశనగ, పత్తి, కొర్రలు, సజ్జలు, జొన్న విత్తనాలు, ఎరువులు తదితర విత్తనాలను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నకిలీ పత్తి విత్తనాలను కొని రైతులు చాలా మోసపోతున్నారని తెలిపారు. ప్రభుత్వాధికారులు, వ్యవసాయ అధికారులు రైతుల గురించి ఏమీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే విత్తనాలు, ఎరువులు సబ్సిడీతో రైతులకు అందించాలని, లేకపోతే రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అసంబద్ధ విధానాలను తొలగించాలి

- జిఒ ప్రకారమే ఉద్యోగోన్నతులు కల్పించాలి

- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ చైతన్య మాదిగ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో విద్యాశాఖలో చేపడుతున్న ఉద్యోగోన్నతుల్లో అసంబద్ధ విధానాలను తొలగించాలని, ఉమ్మడి రిజర్వేషన్ 15 శాతాన్ని అనుసరించి ఉద్యోగోన్నతులు కల్పించడం వల్ల వర్గీకరణ ఫలాలు అందడం లేదని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్ చైతన్య మాదిగ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ 30 ఏళ్లు పోరాడి సాధించుకున్న వర్గీకరణ ప్రకారమే ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. ఉమ్మడి రిజర్వేషన్ ప్రకారం గ్రూప్-2 (మాదిగ, మాదిగ ఉపకులాలు)కు అన్యాయం చేయడం తగదని, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే జిఒ 342 ప్రకారం స్టడీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయుల స్థానాలను ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో ఖాళీలుగా చూపరాదని తెలిపారు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కులకు భంగం కలుగుతుందని చెప్పారు. ఈ సమస్యలపై అప్రమత్తంగా ఉంటూ మంద కృష్ణ దృష్టికి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర, జాతీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

మహానాడు విజయవంతంపై హర్షం

- టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్

ప్రజాశక్తి- దేవనకొండ

కడపలో జరిగిన టిడిపి మహానాడు విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కడపలో జరిగిన మహానాడుకు రాయలసీమ నుంచే కాక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా టిడిపి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా తరలి వచ్చారని తెలిపారు. దేవనకొండ మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ మహానాడు విజయవంతం కావడానికి సహకరించిన దేవనకొండ మండలం టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జడ్‌పిటిసి ఉచ్చీరప్ప, నాయకులు మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, నాగరాజు గౌడ్, రామారావు నాయుడు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఆలోచన విరమించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

మెడికల్ కళాశాలల నిర్వహణ బాధ్యతను ప్రయివేట్‌కు అప్పజెప్పే నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆదోని విద్యార్థి జెఎసి కన్వీనర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పి4 విధానం ద్వారా ప్రయివేట్‌పరం చేయాలని ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా ఇటీవల కళాశాలలను లీజుకు ఇస్తున్నట్లు పత్రికల్లో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 66 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు సంకేతాలు వస్తున్నాయన్నారు. వైద్య కళాశాలలు ప్రయివేట్‌పరం అయితే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవడమే కాక పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా భారంగా మారుతుందన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన మెడికల్ సీట్లను అమ్ముకునే 107, 108 జిఒలను రద్దు చేసి మొత్తం సీట్లను ప్రభుత్వ కోటాలనే భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు నష్టం కలిగించే ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. లేకపోతే విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు

ప్రజాశక్తి - గోనెగండ్ల

వర్షాలు పడి పరిసరాలు తేమగా ఉంటున్నందున కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు, గోనెగండ్ల డిడిఒ డాక్టర్ రంగరవళి తెలిపారు. శుక్రవారం గోనెగండ్లలోని శ్రీరామ్ నగర్‌లో నిర్వహించిన ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగీ, మెదడువాపు, చికున్ గున్యా లాంటి కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల్లో ఉండే పాత వస్తువులు, పూల కుండీలు, కూలర్లు, టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, రుబ్బు రోళ్లలో ఉన్న నీటి నిల్వల్లో దోమలు పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయన్నారు. వారానికి ఒకరోజు ప్రతి శుక్రవారం తప్పకుండా డ్రమ్ములు, బిందెలు, ట్యాంకుల్లో ఉన్న నీటిని పారబోసి శుభ్రం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ హనుమంతు, హెల్త్ వర్కర్ మాధవి, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నిల్వ నీటిలో ద్రావణం వేయిస్తున్న వైద్యులు

సంగీత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని ములుగుందం గ్రామానికి చెందిన లలితమ్మ అలియాస్ సంగీత కుటుంబ సభ్యులను జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ములుగుందం గ్రామానికి చెందిన ఎస్తేరమ్మ, దుబ్బన్న దంపతులకు లలితమ్మ అలియాస్ సంగీత జన్మించారని తెలిపారు. ఆమె చిన్నతనం నుంచే దళిత, గిరిజన హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి నర్సింగ్ కాలేజీలో నర్సుగా పనిచేస్తూ, 20 సంవత్సరాల క్రితం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని చెప్పారు. ఈనెల 21న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ అడవుల్లో కేంద్ర బలగాలు జరిపిన కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు చనిపోయారని తెలిపారు. ఈ కాల్పుల్లో సంగీత చనిపోయారని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తెలిపితే, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారని చెప్పారు. కనీసం చివరి చూపు కూడా దక్కలేదన్నారు. మృతదేహం కోసం ఛత్తీస్‌గడ్‌కు కుటుంబ సభ్యులు వెళితే ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన మృతదేహాలు కుటుంబ సభ్యులకు ఇచ్చి ఖననం చేసుకోవడం జరిగితే కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన మృతదేహాలను ఇవ్వకపోవడం ఇరు రాష్ట్రాల వైఫల్యమేనని దుయ్యబట్టారు. సంగీత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి దళిత, గిరిజన ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు పంపయ్య, జిల్లా కన్వీనర్ మణి కుమార్, ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజబాబు, నాయకులు లక్ష్మన్న, రాజేష్, జయన్న పాల్గొన్నారు.

వల్లూరులో డీఎస్పీ విచారణ

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని వల్లూరు గ్రామంలో ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామంలో ఏడేళ్ల బాలికపై లైంగిక దాడి జరగడంతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాధితుల ఇంటికి వెళ్లి విచారణ చేపట్టారు. బాధితుల వివరాల మేరకు అన్ని దర్యాప్తు చేసి నివేదికను ఉన్నతాధి కారులకు తెలియజేస్తామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మంత్రాలయం సిఐ రామంజులు పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న డీఎస్పీ

మహారాజశ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.1370/2023

సితాంగ్సు నాయక్.రెప్రజెంటెడ్ బై
యస్.పి.ఎ.హెూల్డర్,బంధనానాయక్. ...వాది

-వర్సెస్-

బి.వెంకటరమణ వగైరాలు ... ప్రతివాదులు

1,2 ప్రతివాదులకు దావా సమన్లు

1.బి.వెంకటరమణ తండ్రి లేటు బండ మల్లయ్య,
వయస్సు 55 సంవత్సరాలు,వర్కూరు గ్రామం,
కోడుమూరు మండలం, కర్నూలుజిల్లా.
2.లింగం సూర్యనారాయణ తండ్రి యల్.వెంకటస్వామి,
వయస్సు 58 సంవత్సరాలు,ఇంటి.నెం.65/75,కోటవీధి,
అర్బన్‌బ్యాంక్ వెనుక,పాతబస్టాండ్ దగ్గర,కర్నూలు.

పై నంబరు దావాలో వాది, ప్రతివాదులపైన దావా షెడ్యూలు ఆస్తిలో 3వ ప్రతివాదిగాని వారి మనుష్యులుగాని ఎవ్వరు ప్రవేశించకుండా పర్మినెంటు ఇంజక్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 1,2 ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 18-6-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

A.SCHEDULE
Registered sale deed No.319/1997,RO Kurnool SRO-Kurnool,H.No.51/18,Rajeev Nagar, Kodumur road, near Ameelio Hospital, Kurnool within the limits of Municipal corporation, Kurnool situated in Sy.No.321 measuring 96.33 Sq. yards Plot with constructed shed (Madras terrace)bearing Municipal Assessment No. 1016071234, with the following boundaries.
East : 66 feet wide road.
West : 20 feet wide road.
North : Land of Sivaiah.
South : Remaining portion of site.

B.SCHEDULE
Registered sale deed No.320/1997,RO Kurnool SRO-Kurnool,H.No.51/18,Rajeev Nagar, Kodumur road, near Ameelio Hospital, Kurnool within the limits of Municipal corporation, Kurnool situated in Sy.No.321 measuring 170 Sq. yards Plot with constructed shed(Madras terrace) bearing Municipal Assessment No.1016071234, with the following boundaries.
East : 60 feet wide road.
West : 20 feet wide road.
North : Vacant Land of Suryanarayana.
South : Site purchased today by you. from B.Venkata Ramana.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 18-06-2025

బి.వి.హరిప్రసాద్,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

ప్రజాశక్తి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఎడ్యుకేషన్ ప్రత్యేక అనుబంధం - 2025

శనివారం 31 మే 2025 పేజీలు 12

కార్పొరేటుకు ధీటుగా విద్యా బోధన

- పోస్టుల మంజూరులో రాష్ట్రంలోనే అగ్రగామి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- ప్రజాశక్తితో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.శామ్యూల్ పాల్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కార్పొరేట్ స్థాయి విద్యాబోధనకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శామ్యూల్ పాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లా విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచి పోస్టులను రాష్ట్రంలో కనివిని ఎరగని రీతిలో పోస్టులు మంజూరు చేసిందన్నారు. ఉపాధ్యాయ బదిలీలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రైవేటు పాఠశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. డిఈఓ శ్యామ్యూల్ పాల్ ప్రజాశక్తితో ముఖాముఖి నిర్వహించారు...

విద్యా సంవత్సరానికి మీ ప్రణాళికలు ఏమిటి?

డిఈఓ : జూన్ నెల నుండి ప్రారంభమైన విద్యా సంవత్సరం ఏడాది వినూత్నంగా ప్రారంభం కానుంది. ఏ పాఠశాలలో కూడా టీచర్ల సమస్య అన్నది లేకుండా విద్యా సంవత్సరం కొనసాగుతుంది. పాఠశాలలు తెరవగానే విద్యార్థు లందరికీ పాఠ్య పుస్తకాలు అందజేయడం జరుగుతుంది. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు డిజిటల్ పాఠాలను కూడా బోధించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగింది.

జిల్లాకు ఎన్ని పోస్టులు వచ్చాయి?

డిఈఓ : జిల్లా కలెక్టర్ కృషివల్ల కన్వర్షన్ ఆఫ్ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ కింద 251 పోస్టులు ఆదర్శ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల పోస్టులుగా మంజూరయ్యాయి. సర్ప్లస్‌గా ఉన్న 97 పోస్టులను అవసరమైన ఖాళీలకు అనుగుణంగా **(మిగతా 5లో..)**

అమ్మకానికి 'చదువు'

విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే జిల్లాలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు అడ్మిషన్లు చేప డుతున్నాయి. పరిమిత సీట్లు అంటూ బోర్డులు పెట్టి ఆర్భాటపు ప్రకటనల తో విద్యార్థులను, తల్లిదండ్రులను ఆక ర్షిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో సరైన సౌకర్యాలు, క్రీడా మైదానాలు లేకపోయినా నిర్వాహకులు ఫీజుల మోత మోగిస్తున్నారు. అడ్మిషన్ ఫీజు పేరుతో రూ.2వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నారు. దీనికి తోడు ట్యూషన్ ఫీజు, స్పెషల్ ఫీజు, స్కూల్ డెవలప్‌మెంట్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ఫీజు, స్మార్ట్ క్లాసులు.. ఇలా అన్నింటికీ ఫీజులు పిండే స్తున్నారు. కొత్తగా అడ్మిషన్ తీసుకుంటే రెగ్యులర్ ఫీజుతోపాటు అదనపు భారాన్ని మోయాల్సిందే. పుస్తకాలు, యూనిఫాం, షు కూడా తమ పాఠ శాలలోనే కొనుగోలు చేసేలా నిబంధ న విధిస్తున్నారు. వాటి పేరిట మరి కొంత దోచేస్తున్నారు. ఒకటో తరగతి నుంచి ఐదోతరగతి వరకు పాఠ్యపుస్తకాలను రూ.10వేల నుంచి రూ.12వేలకు విక్రయిస్తున్నారు... (వార్త 5లో..)

RAOS EDUCATIONAL ACADEMY NANDYAL

రావూస్ జూనియర్ కళాశాలలు

శ్రీనివాసనగర్ 9490123109 | సంజీవనగర్ 9030653327 | బాలాజి కాంప్లెక్స్ 9985685835

JEE - NEET EAPCET అకాడమి

SENIOR & JUNIOR INTERMEDIATE

అన్ని గ్రూపులలో రాష్ట్ర స్థాయి మార్కులతో రావూస్ విజయదుందుభి

2025 JEE MAINS ఫలితాలు

98.0597 B.POORNESH BABU APP. NO. 250310265518
97.7576 K.S.SAI SAHASRA APP. NO. 250310608140
97.7452 G.SRAVYA APP. NO. 250310272033
95.5756 S.SABAH APP. NO. 250310234978
93.0321 D.THOUFIQ HUSSAIN APP. NO. 250310255961
92.0922 V.V.HIRESH APP. NO. 250310378336
89.8413 P.SASANK KUMAR REDDY APP. NO. 250310526648
89.5346 G.GURUNATH REDDY APP. NO. 250310165145
87.7615 N.MD. OMER SAAQID APP. NO. 250310588873
85.7273 B.RAMA SRIDHAR REDDY APP. NO. 250310268954

Sr.BiPC: A.MANJULATHA 991/1000; 983 M.VYSHNAVI; 983 D.KEDHARESWARI
Sr.CEC: 965 S.AYESHA; 955 M.SHAHEENA
Sr.MPC: C.RAVITEJA 989/1000; 987 B.N.KUMAR; 985 S.SHRAVYA; 984 M.Y.GURU PRASAD; 984 C.MANOJ; 983 S.SABAH; 983 M.V.ASWINI; 981 S.ARSHAD; 981 C.LOKESH; 980 Y.SRAVANI; 980 C.MEGHANA
Jr.MPC: I.SULTHANA 464/470; V.SAI USHA SRI 464/470; 463 B.LAKSHMI; 463 P.MANJUNATH; 462 S.AYESHA; 462 S.KALIMA; 462 S.L.SAMEER BASHA; 461 B.L.RAKSHITA REDDY; 461 P.V.SAI HEMANTH; 461 C.SUDHAKAR; 461 S.M.SADHIQ; 461 K.C.ARUN KUMAR; 460 S.RUQAIYYAH; 460 M.TEJASWINI; 460 P.MADHURYA; 460 T.KOUSHIK
Jr.BiPC: J.V.MANOHAR 436/440; 435 S.M.HUSSAIN; 434 T.V.SUVEDITHA; 433 NAYAN M BINOY; 433 P.JYOTHSNA; 431 A.HEPSIBHA; 431 N.HANSITH RAJ
Jr.CEC: 482 K.INDAR; 473 G.VANI; 468 M.K.AZMI
Jr.MEC: 478 J.TULASINATH

SRI LAKSHMI HIGH SCHOOL — Discipline | Duty | Devotion

ESTD:1978

శ్రీ లక్ష్మి విద్యాసంస్థలు

State Board and CBSE (Recognised by the Govt.of A.P.)

ఎన్.ఆర్. పేట, కర్నూలు -4, (ఆం.ప్ర.)

శ్రీ పి. దీక్షిత్ చైర్మన్ మరియు డైరెక్టర్ శ్రీ లక్ష్మి విద్యాసంస్థలు
శ్రీ పి. శేషన్న కరస్పాండెంట్
శ్రీ కె.పి. అరుణశ్రీ సెక్రటరి
శ్రీ ఎల్.మాధవి లత హెడ్ మిస్ట్రెస్

అజేయం ! అమోఘం !! అద్భుతం !!!

2025-26 ADMISSIONS OPEN @ N.R. Pet Only

రాష్ట్రంలో నలుదిక్కుల నుండి సాధించిన ఫలితాలు అనుకుంటున్నారా ! కాదు.. కాదు... కానే కాదు.... కర్నూలు నగరంలో ఒకే ఒక్కబ్రాంచ్ నుండి సాధించిన అద్భుత ఫలితాలు.

SSC-2025 ఫలితాల్లో 592 మార్కులతో విజయ ప్రభంజనం సృష్టించి చరిత్రను తిరగరాసిన శ్రీ లక్ష్మి పాఠశాల.

47 Years of Excellence

500 పై మార్కులు సాధించిన విద్యార్థులు 70%

KARTHIKA 592/600; BHRAMHINI 592/600; LAKSHMI 592/600; AIMAN RABEE 590/600

AP SSC RESULTS - 2025 ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ లక్ష్మి విద్యార్థులు

B. DEEPAK 587; MUKAMBIKA 582; KUMARA SWAMI 581; VYSHNAVI 581; YASASWNI BAI 578; ZAHEER KHAN 577; PALLAVI 575; ABDUL REHAMAN 575; MAHADEV HARSHA 573; SADIYA KHATOON 573; TEJA SAI 572
SREE VASTAV 571; RIDA FATHIMA 570; MOUNIKA 570; VARSHA 569; AKSA 569; YASWANTH NAIK 559; MADHUVANI 568; SHAIK MEHAK 566; SAILAJA 564; ASHRITH SAI 562; RASHAD PASHA 560
ADEEB AHMED KHAZI 557; SAI NIDHI 556; SAI VARUN 555; KHWAJA BABA 554; AAMNA ABDULLA 554; SAI PRASANTH 553; VENKAT SAI 553; RAMA DURGA 552; WARIS BASHA 552; MYSHA MAHVEEN 551; KARTHIK 551
ASLA SHAMIM 550; YESWANTH 550; ROSHAN JAIN 550

విద్యారంగంలో అత్యాధునిక టెక్నాలజీతో విద్యార్థుల మేధోసంపత్తిని పరుగులు పెట్టించి ఎంతో ఘనమైన ఫలితాలను అందించడానికి ముందుకు దూసుకొస్తున్న శ్రీ లక్ష్మి విద్యాసంస్థలు.
ఈ అద్భుతమైన ఫలితాల సాధనకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మా ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు మరియు అభినందనలు.

మా ప్రత్యేకతలు

బస్సు సౌకర్యము కలదు.

- విద్యార్థులను పదవ తరగతి తరువాత ఎవరిమీద ఆధారపడకుండా తమ కాళ్ళ మీద తాము నిలబడేలా తయారు చేసే కరిక్యులమ్.
- Fully compliant NEP & NCF Curriculum
- 25 సంవత్సరాల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే స్లెస్ ఫ్రీ విద్యాబోధన.
- కర్నూలులో మరెక్కడా లేని విధంగా London Based 21st century English Communication and Language Lab.
- 360° ఆల్ రౌండ్ స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ - ఆటలు, పాటలు, నాట్యం, మార్షల్ ఆర్ట్స్, చిత్రలేఖనం, కంప్యూటర్స్, ఇంటర్వ్యూ గైడెన్స్, కెరీర్ గైడెన్స్, వాక్చాతుర్యం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్స్ .... మరెన్నో ....
- Handwriting Training by International Handwriting Experts
- అత్యాధునిక సాంకేతికతతో కూడిన IIT / NEET Olympiad కరిక్యులమ్.
- ప్రకృతికి, సమాజానికి మరియు వాస్తవానికి దగ్గరగా ఉండేలా "Activity Based Learning"
- పుస్తక పాఠాలు మాత్రమే కాదు... జీవిత సత్యాలను మరియు పాఠాలను కూడా నేర్పించి పరిపక్వతను పెంపొందించేలా విద్యాబోధన చేసి ప్రస్తుత సమాజాన్ని, వాటిలోని ఒడిదుడుకులను ఎదుర్కొనేలా తయారు చేయడమే మా లక్ష్యం ......

2025-26 Admissions Are in Progress - Standard I to X

MORE INFO +91 90635 22294/95, 08518 -220825

తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యాబోధన

- మణిదీప్ స్కూల్ కరస్పాండెంట్ డి.మేనక

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని వీకర్‌సెక్షన్ కాలనీ వాసుల ఆర్థిక స్థితిని దృష్టిలో పెట్టుకుని సాధారణ, తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని మణిదీప్ స్కూల్ కరస్పాండెంట్ డి.మేనక తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మణిదీప్ స్కూల్ కరస్పాండెంట్ డి.మేనక మాట్లాడారు. తమ పాఠశాలలో 20 సంవత్సరాల అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తమ పాఠశాలలో విసిడిల ద్వారా విద్యా బోధనను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక శిక్షణ తగరతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఆటల్లో ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లెర్నింగ్ కోసం డిజిటల్ క్లాస్ రూములు, ప్రత్యేక స్పోకన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఫేర్‌వెల్ డే సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని బయటికి తీస్తున్నట్లు తెలిపారు.

సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ సీట్ల సాధనలో విజయభేరి

- విజయపథంలో ఎస్‌హెచ్‌ఎస్ విద్యాసంస్థ

- ఎస్‌హెచ్‌ఎస్ విద్యాసంస్థ కరస్పాండెంట్ హరిబాబు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

తమ విద్యార్థులు కోరుకొండ కలికిరి సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ సీట్లను అత్యధికంగా సాధిస్తూ విజయభేరి మోగిస్తున్నారని ఎస్‌హెచ్‌ఎస్ విద్యాసంస్థ కరస్పాండెంట్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఎస్‌హెచ్‌ఎస్ విద్యాసంస్థ కరస్పాండెంట్ హరిబాబు మాట్లాడారు. తమ విద్యాసంస్థను 2011 సంవత్సరంలో ప్రారంభించామని తెలిపారు. ప్రారంభించిన మొదటి సంవత్సరం 11 మంది విద్యార్థులతో మొదలై ఇప్పుడు దాదాపు 120 మంది విద్యార్థులతో కొనసాగుతుందని చెప్పారు. 2020లో 13 సైనిక్ స్కూల్ సీట్లు, 2021లో 10 సైనిక్ స్కూల్ సీట్లు, 2022లో 15 సైనిక్ స్కూల్ సీట్లు, 2023లో 18 సైనిక్ స్కూల్ సీట్లు, 2024లో 33 సైనిక్ స్కూల్ సీట్లు, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ సీట్లు 3 సాధించినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన కలికిరి సైనిక్ స్కూల్, కోరుకొండ సైనిక్ స్కూల్ నందు కర్నూలు పట్టణం నుండి వరుసగా సీట్లు సాధిస్తున్న ఏకైన సంస్థ తమదేనని అన్నారు. ఈ విజయంలో తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని చెప్పారు. ప్రస్తుతం తమ విద్యాసంస్థను దిన్నెదేవరపాడు రోడ్‌లోని మిలిటరీ క్యాంటీన్ రోడ్ శశికాంత్ టౌన్‌షిప్‌లోని ఫ్లాట్ 258లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్యులకు బ్రతకడానికే కష్టమవుతున్న నేటి ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య ఒక అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ఇలాంటి తరుణంలో తక్కువ ఫీజులతో, హాస్టల్ వసతితో విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. తనకు ఉన్నంతలో సామాజిక సేవలో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు ఉచితంగా నీటిని అందిస్తున్నట్లు తెలిపారు.

క్రమశిక్షణకు, నైతిక విలువలకు మారుపేరు

శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

- సాఫ్ట్ వేర్, మెడికల్, ఇతర రంగాల్లో శ్రీలక్ష్మి విద్యార్థులు

- పాఠశాల ప్రారంభించిన నాటి నుండి అసాధారణ ఫలితాలతో విజయభేరి : గోవర్ధన్ రెడ్డి



శ్రీ లక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్ భవనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు క్రమశిక్షణకు మారు పేరుగా శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిలుస్తూ వస్తోందని పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభించి 32 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజాశక్తితో పాఠశాల యాజమాన్యం పలు విషయాలను పంచుకుంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 1991లో శ్రీలక్ష్మి పాఠశాలను ప్రారంభించామని, నాటి నుండే పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. నాడు 200 నుండి 300 విద్యార్థులతో ప్రారంభమై నేడు 700 నుండి 800 మంది విద్యార్థులతో సాగుతోందన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యబోధన అందిస్తూ విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న సంస్థగా నిలిచిందని తెలిపారు. పాఠశాల ప్రారంభించిన నాటి నుండే కార్పొరేట్ విద్యకు ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తూ, అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ తల్లిదండ్రుల మన్ననలను పొందుతున్న సంస్థగా శ్రీలక్ష్మి పాఠశాల నిలిచిందనడంలో అతిశయోక్తి లేదన్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రస్తుత కాలంలో శ్రీలక్ష్మి విద్యాసంస్థల యాజమాన్యం తక్కువ ఫీజులతోను సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలను పొందుతుందన్నారు. ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ మార్కులు ముఖ్యం కాదని, విద్యార్థిలో స్కిల్ నైపుణ్యాలును పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు సాఫ్ట్ వేర్లుగా, డాక్టర్లుగా, ఇతర రంగాలలోనూ స్థిర పడ్డారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని షేక్ ఇస్రత్ 599 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో, రాయలసీమ స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించడం గర్వకారణంగా ఉందన్నారు.

ఎస్ఎస్‌సి-2025 ఫలితాలు : పదో తరగతి పరీక్షలకు 36 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో 35 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారు. 500 మార్కులు వచ్చిన విద్యార్థులు 19 మంది, 500 నుండి 550లోపు మార్కులు సాధించిన విద్యార్థులు 16 మంది కాగా 550 మార్కులు వచ్చిన వారు ఒక విద్యార్థి ఉన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ రాజకుమారి

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు 'శ్రీ సత్య సాయి' సొంతం

- పాఠశాల ఎండి బి.మణికంఠ రెడ్డి, కరస్పాండెంట్ బి.రామిరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సొంతమని పాఠశాల ఎండి బి.మణికంఠ రెడ్డి, కరస్పాండెంట్, సెక్రెటరీ బి.రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రజాశక్తితో వారు మాట్లాడుతూ ఎన్‌జిఒ కాలనీలో నూతనంగా నిర్మించిన భవనంలో విశాలమైన గదులలో తరగతులు ఏర్పాటు చేశామన్నారు. 2025 పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. కె.అనిల్ 568 మార్కులు, బి.దక్షయణి 567, ఎస్.కళ్యాణ్ 564, ఆర్.భారత్ సింగ్ 564, ఎం.అఖిల 561, పి.యస్వంత్ 557, పి.నితీష్ కుమార్ 550, సి.శృతి 550, ఈ.రేవంత్ రెడ్డి 520, టి.అభిషేక్ 511, వి.వీణ మాధురి 508 మార్కులు సాధించారన్నారు. 490 మార్కుల పైన నలుగురు, 480 పైన ఒక్కరు, 470 మార్కుల పైన ముగ్గురు విద్యార్థులు, 460 నుండి 470 మార్కులలోపు ముగ్గురు, 455 నుండి 460లోపు ఇద్దరు, 400 నుండి 450లోపు 8 మంది విద్యార్థులు ఉండగా, 335 నుండి 400లోపు మార్కులు సాధించిన విద్యార్థులు 5 మంది విద్యార్థులు ఉన్నట్లు వెల్లడించారు. ఐఐటీ ఓలంపియాడ్లకు ప్రత్యేక శిక్షణ, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రతి శనివారం ఆర్ఎక్స్ 100 నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల సృజనాత్మక శక్తిని వెలికితీస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్‌లో ప్రత్యేక శిక్షణతోపాటు, పేద ధనిక అనే తేడా లేకుండా అందరికీ అందుబాటులో ఉండేలా ఫీజుల వసూలు మా ప్రత్యేకత అన్నారు. రెసిడెన్షియల్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడంలో, మెరుగైన సౌకర్యాలు కల్పించడంలోనూ, రాజీ లేకుండా విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఏ పాఠశాలకు లేని విధంగా తమ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- అంకితభావం, అనుభవ అధ్యాపక బృందంచే విద్యాబోధన

- సిఎంఎస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సి.మునిశేఖర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే సిఎంఎస్ విద్యాసంస్థల లక్ష్యమని సిఎంఎస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సి.మునిశేఖర్ పేర్కొన్నారు. ప్రజాశక్తితో కళాశాల కరస్పాండెంట్ సి.మునిశేఖర్ మాట్లాడుతూ నంద్యాలలో 25 సంవత్సరాల అనుభవం అంకితభావం కలిగిన డైరెక్టర్, అధ్యాపకులచే సిఎంఎస్ జూనియర్ కళాశాలను స్థాపించి సాధారణ విద్యార్థులను, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాధారణ ఫీజులతో చక్కటి అవకాశాన్ని కల్పిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉత్తమ మార్కులు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలలో వెనుకబడిన విద్యార్థులకు కాలేజీ ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి సబ్జెక్టు నందు విశేష అనుభవం గల లెక్చరర్లచే ప్రత్యేక శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలకు తయారు చేస్తున్నామన్నారు. తమ కళాశాలలో బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి కలదన్నారు. జూనియర్ కళాశాలతో పాటు ఎస్వి డిగ్రీ కళాశాలలోను రాణిస్తున్నట్లు పేర్కొన్నారు

2025 ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థుల ప్రభంజనం

ఇంటర్ ఫలితాలలో జూనియర్ బైపిసిలో ఎస్.తస్లీమా బేగం 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించి స్టేట్ 5వ ర్యాంక్ సాధించింది. జూనియర్ ఎంపిసిలో పి.వెంకట సాయి కృష్ణ 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి స్టేట్ 6వ ర్యాంక్ సాధించాడు. సీనియర్ బైపిసిలో ఎం.యశస్విని 1000 మార్కులకు గాను 962 మార్కులు, సీనియర్ ఎంపిసిలో దూదేకుల దావుద్ 968 మార్కులు సాధించి కాలేజీ ఫస్ట్ ర్యాంకర్లుగా నిలిచారు.



ఎన్ఆర్ పేట 'శ్రీలక్ష్మీ'లో అద్భుత ఫలితాలు

- ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యార్థుల ప్రతిభే లక్ష్యం - శ్రీలక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్, చైర్మన్ పి. దీక్షిత్

ప్రజాశక్తి - కర్నూల్ కలెక్టరేట్

శ్రీలక్ష్మీ విద్యా సంస్థ (ఎన్.ఆర్.పేట) అద్భుత ఫలితాలను సాధిస్తుందని శ్రీలక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్, చైర్మన్ పి. దీక్షిత్ పేర్కొన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. విద్యా సంస్థల లక్ష్యాలను వివరించారు. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకురాడమే మా లక్ష్యమన్నారు. 'విద్య ఒక్కటే జీవితానికి వెలుగునిచ్చే దీపమని, అలాంటి దీపాన్ని అందించడం శ్రీలక్ష్మీ ఉన్నత పాఠశాల లక్ష్యమ'ని చెప్పారు. 1978లో ఏర్పడిన ఈ విద్యా సంస్థ 47ఏళ్ల విద్య బోధనలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి -2025 ఫలితాల్లో శ్రీలక్ష్మీ హై స్కూల్ (ఎన్.ఆర్.పేట) అమోఘమైన ఫలితాలు సాధించిందని ఆనందాన్ని వెలిబుచ్చారు. ముగ్గురు విద్యార్థులు కార్తీక 592, బ్రాహ్మణి 592, లక్ష్మీ 592 అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. అలాగే అమీన్ రబీ 590, బి. దీపక్ 587, ముకాంబిక 582, కుమారస్వామి 581, వైష్ణవి 581, యశస్వినీబాయి 578, జహీర్ ఖాన్ 577, పల్లవి 575, అబ్దుల్ రహమాన్ 575, మహాదేవ హర్ష 573, సాదియా ఖాతూన్ 573, తేజ సాయి 572, శ్రీవాస్తవ్ 571, ఆర్. ఫాతిమా 570, మౌనిక 570 మార్కులు సాధించారని అన్నారు. 40 మంది విద్యార్థులు 550పైగా మార్కులను, 500పై మార్కులను 70శాతం మంది విద్యార్థులు సాధించి శ్రీలక్ష్మీ హైస్కూల్ (ఎన్.ఆర్.పేట) విజయ ప్రభంజనం సృష్టించిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నలుదిక్కుల నుండి సాధించిన ఫలితాలు కాదని, కర్నూలు నగరంలో ఒకే ఒక్క బ్రాంచ్ ఎన్.ఆర్.పేట శ్రీలక్ష్మీ హైస్కూల్ సాధించిన అద్భుత ఫలితాలని ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యా రంగంలో అత్యాధునిక టెక్నాలజీ విద్యార్థుల మేధోసంపత్తిన్ని పరుగులు పెట్టించి శ్రీలక్ష్మీ విద్యా సంస్థ ఎంతో ఘనమైన ఫలితాలను సాధిస్తుందన్నారు. ఈ అద్భుతమైన ఫలితాల సాధనకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు చెప్పారు. శ్రీలక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్, చైర్మన్ పి. దీక్షిత్, కరస్పాండెంట్ పి. శేషన్న, కార్యదర్శి కె.పి అరుణశ్రీ, హెడ్ మిస్ట్రెస్ మాధవీలతల నిరంతర పర్యవేక్షణతో సాధ్యమైందన్నారు. విద్యార్థులను పదో తరగతి తర్వాత ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడేలా తయారు చేసిన కరిక్యులం బోధిస్తున్నామని అన్నారు. విశాలమైన ప్రాంగణం, ఆహ్లాదకరమైన వాతావరణం, 25ఏళ్లకుపైగా అనుభవజ్ఞులైన, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే జాతీయ విద్యా విధాన బోధన ఒలంపియాడ్ ప్రోగ్రాం, ప్రత్యేక ఐఐటి, నీట్ ప్రాథమిక శిక్షణ తరగతులు, అన్ని విద్య వైజ్ఞానిక క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచేలా ప్రత్యేక ప్రణాళిక ద్వారా అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కో-కరిక్యులర్ ఆక్టివిటీస్ ద్వారా నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు, విద్యార్థులకు సులభంగా ఇంగ్లీషులో మాట్లాడడానికి లండన్ బేస్డ్ 21 సెంచరీ ఇంగ్లీష్ కమ్యూనికేషన్, లాంగ్వేజ్ ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లో నిర్వహించడం మా విద్యా సంస్థ ప్రత్యేకతలని వివరించారు. విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి క్రీడలు, నాట్యం వివిధ రకాల వ్యూహాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 360 ఆల్ రౌండ్ స్టూడెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లు, ఆటలు, పాటలు, నాట్యం, మార్షల్ ఆర్ట్స్, చిత్రాలేఖనం, కంప్యూటర్, ఇంటర్వ్యూ గైడెన్స్, కెరియర్ గైడెన్స్, వాక్చాతుర్యం పర్సనాలిటీ డెవలప్మెంట్ వంటిపై శిక్షణ ఇస్తామన్నారు. ఇతర ప్రాంతాల వారికి బస్సు సౌకర్యం సైతం ఏర్పాటు చేశామని శ్రీలక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్, చైర్మన్ పి. దీక్షిత్ పేర్కొన్నారు.

21వ శతాబ్దపు విద్యా నైపుణ్య కేంద్రం.. 'బిర్లా ఓపెన్ మైండ్స్'

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

21వ శతాబ్దపు విద్యా నైపుణ్య గత కేంద్రం బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (నన్నూరు) అని డైరెక్టర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మల్లికార్జున ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. 21వ శతాబ్దపు నైపుణ్యాలతో విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సీబీఎస్ఇ, ఐజిసిఎస్ఇ, ఐబి బోర్డుల సమ్మేళనంతో పరిశోధించబడిన విద్యా పాఠ్యాంశాలు, విమర్శనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్, ప్రపంచ అవగాహన, ఆవిష్కరణలు సృజనాత్మకత విద్యార్థుల్లో పెంపొందించేలా పని చేస్తున్నానము. మా పాఠశాల ఆకర్షణీయమైన 10 ఎకరాల డే కమ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లో పిల్లలకు అనుకూలమైన వాతావరణం, మౌలిక సదుపాయాలతో పాటు అత్యాధునిక తరగతి గదులు, ఆధునిక సైన్స్, ఐటీ ప్రయోగశాలలు, ప్రపంచ స్థాయి లైబ్రరీలతో విభిన్న అభ్యాస పద్ధతులతో పాఠ్యాంశాలను బోధిస్తున్నాము. సువిశాలమైన పచ్చని బహిరంగ ప్రదేశాలు, క్రికెట్, బాస్కెట్‌బాల్, టెన్నీస్, ఫుట్‌బాల్, త్రోబాల్ అండ్ ఖోఖోలో నిపుణులైన కోచింగ్‌లతో ఉత్తేజకరమైన ఇండోర్ గేమ్‌ల అనువైన క్రీడ వైదానం, తైక్వాండోల్లో ప్రత్యేక శిక్షణ, కళ, నృత్యం, సంగీతం వంటి సృజనాత్మక కళల సౌకర్యాల సమాహారము. ఎకో ఫ్రెండ్లీ స్కూల్ డిజైన్ అత్యాధునిక సాంకేతికత ఆధారిత తరగతి గదులు, పరిశోధించబడిన, ప్రణాళికా బద్ధమైన పాఠ్యాంశాలతో పాటు గ్రేడ్-7 నుంచే ఐఐటి కోచింగ్ ఇస్తున్నాము. ఉత్తమ కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడానికి మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వీక్లీ క్లబ్ కార్యకలాపాలు, ఆదర్శ విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి హై-టేక్ కంప్యూటర్ అండ్ ఐటి ల్యాబ్స్ అధునాతన హోమ్లీ రెసిడెన్షియల్ ఎన్విరాన్మెంట్‌తో 24X7 సీసీటీవీ నిఘా ఉంటుంది.

కర్నూలు నలుమూలల నుండి బస్సు సౌకర్యం కలదు

- చైర్మన్ ఎవి రమణా రెడ్డి, సిఇఒ చరిత. బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్.

బిర్లా ఓపెన్ మైండ్స్(నన్నూరు) కర్నూలు ఒక స్ట్రాంగ్ నేషన్ నిర్మించడంలో కట్టుబడి ఉన్నాము. 2024-2025 సీబీఎస్ఈ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాము. ఇది విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల సహకారం, స్కూల్ యాజమాన్య కృషి, ఉపాధ్యాయుల ఉత్తమ బోధనలకు లభించిన గుర్తింపు. కర్నూలు నలుమూలల నుండి తమ పాఠశాలకు బస్సు సౌకర్యం ఉంది.

ఉత్తమ ఫలితాలు 'సర్వేపల్లి'కే సొంతం

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి విజయ కేతనం చూపిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయుడి స్థాయి నుండి భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి, అత్యుత్తమ ఉపాధ్యాయుడిగా భారతీయులందరి చేత గురుపూజోత్సవ నీరాజనాలు అందుకుంటున్న వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని స్థాపించిన విద్యా సంస్థ 'సర్వేపల్లి విద్యానిలయం'. 34ఏళ్లు నుండి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ పది ఫలితాల్లో ప్రతియేటా రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాలు సాధిస్తూ నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది 'సర్వేపల్లి' విద్యా నిలయం. కొన్నేళు గా సర్వేపల్లి హైస్కూల్ అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ముందుకు దూసుకెళు ంది. ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్సి-2025 ఫలితాల్లో ఎస్. సమ్రీన్ 592 అత్యధిక మార్కులు సాధించింది. ఎస్. ఆఫీఫా తెహసీన్ 578, బీసీ కృష్ణ 571, కె. చంద్రశేఖర్ 556, ఎస్. ఉమర్ నాదీమ్ చుంటి 553, బి. గిరి శ్రీనివాస్ రెడ్డి 551, ఎస్. హేమిని 550 అత్యధిక మార్కులు పొందారు. 24 మంది విద్యార్థులు 500 పైగా మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించడంలో విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల అనుభవం, కరస్పాండెంట్ పి. శేషన్న, హెడ్ మిస్ట్రెస్ కెపి అరుణశ్రీ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి. దీక్షితుల సారథ్యంలో మంచి ఫలితాలు సాధిస్తోంది.

పాఠశాల ప్రత్యేకతలు..

డైనమిక్ మేనేజ్మెంట్ 25ఏళ్ల సుదీర్ఘ అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందం. రాయలసీమలోనే ఏ పాఠశాలల్లోను లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీతోని 86 'ఇంటరాక్టివ్ ప్యానెల్స్ ద్వారా విద్యా బోధన. కర్నూలులో మరెక్కడా లేని విధంగా లండన్ బేస్డ్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఐఐటి, నీట్ ఒలంపియండ్ కరికులమ్. అటల్ టింకరింగ్ ల్యాబ్, మాథ్స్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ సౌకర్యము కలదు. బాల బాలికలకు ఎన్సిసి సౌకర్యం కలదు.

విలువలతో కూడిన విద్య నందించడం 'సర్వేపల్లి' ప్రత్యేకత. విద్యార్థులకు విజ్ఞానాన్ని, వినోదాన్ని కలిగించే విహారయాత్రలు. కంప్యూటర్ విద్యాబోధన, అబాకస్, స్పీడ్ మ్యాథ్స్, వేదిక్ మాథ్స్ చేర్పిచబడును. కరాటే, తైక్వాండో, సిలాబమ్ లాంటి మార్షల్ ఆర్ట్స్ ప్రత్యేక శిక్షణ. డాన్స్, కల్చరల్ యాక్టీవిటీస్, సంగీతంలో ప్రత్యేక శిక్షణ. క్రికెట్, ఫుట్ బాల్, వాలీ బాల్, బ్యాట్మెంటన్, త్రో బాల్, ఫ్లోర్ బాల్, కబడ్డీ, ఖోఖో, యోగా మొదలగు శారీరక దృఢత్వాన్ని పెంచే క్రీడలు. బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతీ. ఎల్ల వేళల అందుబాటులో ఉండే మేనేజ్మెంట్. ప్రతి శనివారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు విద్యార్థుల గురించి వారి తల్లిదండ్రులు క్లాస్ టీచర్లతో చర్చించే సౌకర్యం కలదు. స్లో లెర్నర్స్ కోసం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తారు.

'న్యూక్లియస్' విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో నంద్యాల పద్మావతీ నగర్ న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి అన్నారు. సీనియర్ ఎంపీసీలో అనిషా తుబు సమ్ 987, నీలిమ 984, 983, బైపీసీలో మౌనిక 983, భవ్య శ్రీ 982, ప్రణయ్ కుమార్ 977, సిఈసిలో సాదియా సుల్తానా 967, కరిష్మా 955, జూనియర్ బైపీసీలో 440 మార్కులకు రంసియా 433, వినీల 432, ఆయేషా 430, సీఈసీలో గాయత్రి 459, ఎంఇసిలో సుప్రియ 486, పూజారి ఉత్తేజ్ 483, రోషిని479, మార్కులు సాధించారని తెలిపారు. ఇటీవల ప్రకటించిన జెఈఈ, ఐపిఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించా రన్నారు.

కార్పొరేటుకు ధీటుగా విద్యా బోధన

మొదటి పేజీ తరువాయి.. కన్వర్ట్ చేయడం జరిగింది. కొత్తగా 86 హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు, 957 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 406 యస్జీటీ పోస్టులు కలుపుకుని మొత్తం 1449 మంజూరయ్యాయి. అలాగే జిల్లాలో 97 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు హై స్కూల్లు గా ఉన్నతీకరించడం జరిగింది. కాబట్టి ఈ పోస్టుల భర్తీ తో జిల్లా విద్యాశాఖ మరింత బలోపేతం కానుంది. రాష్ట్రంలో ఏ జిల్లాలో ఇన్ని పోస్టులు మంజూరు అవ్వలేదు.

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎలా సాగుతుంది?

డిఈఓ : ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి జిల్లాలో 2798 అన్ని కేటగిరీలలో ఖాళీలు ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు 5 మరియు టీచర్లు 8 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఖాళీలు 2713 ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ కన్వర్ట్ ద్వారా 251 ఎస్‌జిటి కన్వర్ట్ ద్వారా 93 పోస్టులు అప్ గ్రేడ్ ద్వారా 100 పోస్టులు, కొత్తగా సృష్టించిన ఖాళీలు 1449, సర్ ప్లస్ షిఫ్ట్ ద్వారా 1143 పోస్టులు కలిపి మొత్తం 8047 జిల్లావ్యాప్తంగా ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఖాళీలు ఉన్న జిల్లాగా కర్నూలు గుర్తించాం.

ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయా?

డిఈఓ : అడ్డదారిబదిలీలకు కాలం చెల్లింది. ఆన్లైన్ విధానం ద్వారా బదిలీల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుంది. ఎవరి పాత్ర ఉండదు. ఎవరి ప్రోద్బలము ఉండదు. బదిలీలు చేయిస్తామని చెప్పే పుకార్లు నమ్మొద్దు. బదిలీల ప్రక్రియ కంటే ముందు ప్రతి టీచర్ సమాచారాన్ని ప్రభుత్వం ఆన్లైన్ చేసేసింది. ఏ చిన్న అవాంతరం లేకుండా డేటా నమోదు చేసింది. ఒకసారి దరఖాస్తు చేసుకున్నామంటే నిబంధనలకు అనుగుణంగా బదిలీ జరిగిపోయినట్టే.

ఉపాధ్యాయుల కొరతను అధిగమించినట్టేనా?

డిఈఓ : గత ఏడాది ఉపాధ్యాయుల కొరత బాగా వేధించింది. అందుకే వర్చ్యువల్ స్టూడియో తీసుకొచ్చి అందులో నుంచి విద్యార్థులకు క్లాసులు చెప్పించే పనిచేశాం. అది మెరుగైన ఫలితాలు ఇచ్చింది. అది నిరంతరం జరిగే ప్రక్రియ. ఈ వర్చ్యువల్ నిరంతరం కొనసాగుతుంది. డీఎస్సీ నియామకాలు పూర్తయితే టీచర్ల కొరత సమస్య ఉండదు. అది కూడా యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుంది.

మధ్యాహ్న భోజనం పథకం ఎలా నడుస్తోంది?

డిఈఓ : రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించింది. నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో మధ్యాహ్న భోజనం కొనసాగుతోంది. ఎక్కడైనా నాణ్యత లేదని మా దృష్టికి వస్తే తక్షణమే ఆ ఏజెన్సీలను రద్దుచేసి కొత్త వాళ్ళని నియమించడం జరుగుతుంది. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు.

జిల్లాలో ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు? నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు ? దీనిపై మీ స్పందన ఏమిటి?

డిఈఓ : ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి విపరీతమైన ప్రచారం నిర్వహించరాదు. ప్రభుత్వాన్నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడం.

అమ్మకానికి 'చదువు'

- ఫీజుల పేరుతో దోచుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలు
- ఖాళీ అవుతున్న సామాన్యుల జేబులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో 745 ప్రయివేటు పాఠశాలలు, నంద్యాల జిల్లాలో 559 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒకటోతరగతి నుండి మూడో తరగతి వరకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.6వేలు, మండల కేంద్రాల్లో ఉన్న పాఠశాలల్లో రూ.7,500, పట్టణాల్లో 8,600, జిల్లా కేంద్రంలో రూ.10వేలు చొప్పున ఫీజులు నిర్ధారించారు. 4 నుంచి 5 తరగతులకు గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.9వేలు, పట్టణాల్లో రూ.10,500, జిల్లా కేంద్రంలో రూ.12వేలు, ఆరోతరగతికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.9వేలు, మండల కేంద్రాల్లో రూ.9,500, పట్టణాల్లో రూ.11,100 పాఠశాల స్టార్ రేటింగ్ మేరకు ఈ ఫీజులను నిర్ణయించారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులపై అధ్యయనం చేయడానికి ఐఏఎస్ అధికారులతో గతంలో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఏ పాఠశాలలో ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో ప్రాంతాల వారీగా ఈ కమిటీ పరిశీలించి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించింది. పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని గ్రామాలు,పట్టణాల్లో పాఠశాలలను ఐదు కేటగిరీలుగా విభజించారు. స్టార్ రేటింగ్ స్కూల్స్‌కు 1 నుంచి 10వ తరగతి వరకు ఫీజులు కూడా నిర్ధారిస్తూ ఈ కమిటీ సిఫారసు చేసింది. అలాగే ఫీజు వసూలు, సౌకర్యాల వంటి వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలి. కానీ ఈ నిబంధనలను ప్రైవేటు పాఠశాలలు పాటించడం లేదు. సిలబస్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించే పుస్తకాలను బోధించాలి.

కానీ కొన్ని పాఠశాలల్లో ఒక్కొక్క పబ్లికేషన్ పుస్తకాలను ఐటీఐ ఒరియంటెడ్ పేరుతో విక్రయిస్తూ వాటినే బోధిస్తున్నారు. ఆరోతరగతి నుంచి తొమ్మిదోత రగతి వరకు ఇంటర్‌స్థాయిలో ఉండే సిలబస్‌ను జోడించి సొంతంగా పుస్తకాలను విక్రయిస్తున్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలను విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలి.. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేసిన, పాఠశాలల్లో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు ఉండాలి.

- పి.జనార్దన్ రెడ్డి, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి.

ఫీజు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలి

ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఏ ప్రయివేటు పాఠశాలా ఫీజులను వసూలు చేయడం లేదు. అధికంగా వసూలు చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు కూడా ప్రయివేటు, కార్పొరేటు యాజమాన్యాలకే వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించాలని కోరిక ఉన్న తల్లిదండ్రులను ఫీజులను చూసి భయపడుతున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు, విద్యా శాఖ మంత్రి స్పందించి ఫీజు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేసేలా చూడాలి. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

- ఎస్.అబ్దుల్లా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు.

అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు

ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ఫీజులను వసూలు చేయాలి. అలా కాకుండా ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం. అలా ఎక్కడానై అధిక ఫీజులు వసూలు చేస్తుంటే మా దృష్టికి తీసుకురావచ్చు.

- శామ్యూల్ పాల్, కర్నూలు డిఈఓ.

ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగు..

- 9 రకాల పాఠశాలల ఏర్పాటుకు చర్యలు
- ప్రాథమిక పాఠశాలలకు తీవ్ర ముప్పు
-ప్రభుత్వ తీరు పట్ల విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసే విధంగా రాష్ట్రంలో కూటమి సర్కార్ చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం విధానాలనే తూచా తప్పకుండా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది. ప్రస్తుతం ఉన్న ఆరు రకాల పాఠశాలల వ్యవస్థను తొమ్మిది రకాల పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు తీసుకుంటుంది. ఈ చర్యల వల్ల గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు లేకుండా పోయే ప్రమాదం ఉంటుంది.

ఇటీవల పాఠశాల విద్యాశాఖ పాఠశాలల రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టింది. ప్రపంచ బ్యాంకు ఒప్పందం మేరకే ప్రభుత్వం ఇలాంటి చర్యలను చేపట్టింది . సాల్ట్ కార్యక్రమం కింద ప్రపంచ బ్యాంకు ఆదేశాను సారం ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలలను ఏర్పాటు చేస్తుంది. ఫౌండేషన్ పాఠశాలలు, శాటిలైట్ పాఠశాలలు బేసిక్ ప్రైమరీ పాఠశాలలు మోడల్ ప్రైమరీ పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయనుంది. గ్రామంలో ఉన్న కొత్తగా ఏర్పాటు చేయనున్న మోడల్ ప్రైమరీ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను నియమిస్తుంది. ఇప్పటికే ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి స్కూల్ అసిస్టెంట్లను అక్కడికి తరలించడం ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఏర్పడే ప్రమాదం ఉంది. బేసిక్ ప్రైమరీ పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు వరకు మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఒకటి నుండి ఏడు వరకు తర గతులను నిర్వహించారు. ఒకే గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాలలో ఉండగా విద్యార్థులు బేసిక్ ప్రైమరీ పాఠశాలల్లో నుండి నేరుగా మోడల్ ప్రైమరీ పాం శాలలకు చేరేందుకు అవకాశం ఉంటుంది. అదే గ్రామంలో ఉన్నత పాఠశాల ఉంటే అక్కడ కూడా ఒకటి నుండి పదవ తరగతి వరకు బోధన అందించడం జరుగుతుంది. విద్యార్థుల తల్లిదండ్రులు నేరుగా ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు మొగ్గుచూపుతారు. బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవకాశం ఉండదు. అందువల్ల ఈ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉంది. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమాంతర మీడియం బోధన లేకుండా కేవలం ఇంగ్లీష్ మీడియం బోధననే చేసేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు తీసుకుంటుంది. దీనివల్ల తెలుగు మీడియంలో చేరేందుకు ఇష్టపడే విద్యార్థులు డ్రాపవుట్స్‌గా మధ్యలోనే విద్యను ఆపేసే ప్రమాదం ఉంది. అలాగే జిల్లాలో కన్నడ, ఉర్దూ మీడియం పాఠశాలల బోధన కూడా అందు తుంది. ఉర్దూ , కన్నడ మీడియాలను పూర్తిస్థాయిలో ఎత్తి వేయడంతో విద్యార్థులు ఇక ఇంగ్లీష్ మీడియంలో విద్యాభ్యాసం చేయడానికి ముందుకు వచ్చే అవకాశం లేదు. ఇంటిగ్రేటెడ్ హైస్కూల్స్ పేరుతో 1నుండి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో ప్రత్యేకంగా బాలికలకు ఈ తరగతులు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే కెజిబివి మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థినిలకు ప్రత్యేకంగా హాస్టల్ వసతితో విద్యా బోధన అందిస్తున్నారు. ఇప్పుడు ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ బోధన కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్న ప్రతికూల ఫలితాలే వచ్చే అవకాశం ఉంది. అక్కడ ఇంటర్మీడియట్ బోధన చేసేందుకు సరైన అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా మూతపడే ప్రమాదం ఉంది. నిరుపేదలు విద్యాను పొందాలంటే కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల వైపు వెళ్లాల్సి ఉంటుంది. అందుకే పాఠశాల విద్యాశాఖ తీసుకుంటున్న చర్యలను విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాయి. తొమ్మిది రకాల పాఠశాలల వ్యవస్థను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

'పది'లో అమ్మాయిలదే పైచేయి

- 17వ స్థానంలో నంద్యాల, 25వ స్థానంలో కర్నూలు
- నంద్యాలలో 81.85, కర్నూలులో 66.01 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల జిల్లా 17వ స్థానాన్ని దక్కించుకోగా కర్నూలు జిల్లా 25వ స్థానంతో సరిపెట్టుకుంది. నంద్యాల జిల్లాలో 81.85 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురలో 79.49 శాతం, బాలికల్లో 85.57 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కర్నూలు జిల్లాలో 66.01 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురలో 60.36 శాతం, బాలికల్లో 72.21 శాతం ఉత్తీర్ణత నమోదైంది..

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నంద్యాల జిల్లా 17వ స్థానాన్ని, కర్నూలు జిల్లా 25వ స్థానాన్ని దక్కించుకున్నాయి. కర్నూలు జిల్లాలో 31,185 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20,584 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 66.01 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 16,326 మంది బాలురు పరీక్ష రాయగా 9,854 మంది ఉత్తీర్ణులయ్యారు. 14,859 మంది బాలికలు పరీక్ష రాయగా 10,730 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో 14,291 మంది మొదటి డివిజన్‌లో, 3,904 మంది రెండో డివిజన్‌లో, 2,389 మంది మూడో డివిజన్‌లో ఉత్తీర్ణులయ్యారు. నంద్యాల జిల్లాలో బాలురు, బాలికలు కలిపి 24,496 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 20,051 మంది విద్యార్థులు పాసై 81.85 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 12,702 మంది పరీక్షలకు హాజరు కాగా 10,097మంది పాసై 79.49 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 11,794 మంది పరీక్షలకు హాజరు కాగా వారిలో 9,954 మంది పాసై 84.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాయలసీమలోని 8 జిల్లాలతో పోల్చితే నంద్యాల జిల్లా పరీక్షా ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచింది. గత ఏడాది ఫలితాలతో పొచ్చితే ఈ ఏడాది 4 శాతం ఉత్తీర్ణత తగ్గింది. గత సంవత్సరం 85.62 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 81.85 శాతంతో సరిపెట్టుకుంది.

కర్నూలు జిల్లాలో ఏడుగురికి 597

కర్నూలు జిల్లాలో అత్యధికంగా ఏడుగురికి 597 మార్కులు వచ్చాయి. ఎమ్మిగనూరు నారాయణ పాఠశాలకు చెందిన షేక్ మహమ్మద్ సుహైల్ సిద్ధిఖీ, కర్నూలు ఎల్కూరి బంగ్లా నారాయణ పాఠశాలకు చెందిన సేగు వెంకట కీర్తన, విఆర్ కాలనీ కేశవరెడ్డి పాఠశాల విద్యార్థిని పాలబండ తన్మయి గాయత్రి, శ్రీనగర్ కాలనీ శ్రీచైతన్య విద్యార్థిని పగిడాల గీతిక, ఆదోని రూల్స్ గ్లోబల్ పాఠశాల విద్యార్థిని దేవనకొండ సలీమ, ఆదోని అక్షర శ్రీ విద్యార్థిని కుడ్లూర్ గౌతమి నంద, ఆదోని బాష్యం విద్యార్థిని వగరూరు హరిణి 597 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో షేక్ హర్షయ బి క్యాంప్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 586 మార్కులు తెచ్చుకుంది. జిల్లా పరిషత్ యాజమాన్యంలో జడ్పీ హైస్కూల్ వీవర్స్ కాలనీ కర్నూల్ పాఠశాలకు చెందిన ఎం.ప్రేమ్ గణేష్ 588 మార్కులు తెచ్చుకున్నారు. ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయి లిఖిత 595 మార్కులు తెచ్చుకుంది. గత నాలుగేళ్లలో తొలి ఏడాది 52, 58, 62 శాతం రాగా ఈ ఏడాది 66.01 శాతం మంది పాసయ్యారు.

నంద్యాల జిల్లాలో అత్యధికంగా 599

నంద్యాలలోని శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థిని ఎస్.ఇశ్రాత్ 599 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో స్థానాన్ని దక్కించుకుంది. గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వైవిఎస్ఎస్ నర్సిరెడ్డి 597 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.

అంకెల్లో పది ఫలితాలు..

కర్నూలు జిల్లా	
హాజరైన బాలురు	16,326
ఉత్తీర్ణులైన బాలురు	9,854
బాలుర ఉత్తీర్ణత శాతం	60.36
హాజరైన బాలికలు	14,859
ఉత్తీర్ణులైన బాలికలు	10,730
బాలికల ఉత్తీర్ణత శాతం	72.21
మొత్తం విద్యార్థులు	31,185
ఉత్తీర్ణులైన వారు	20,584
ఉత్తీర్ణత శాతం	66.01

నంద్యాల జిల్లా	
హాజరైన బాలురు	12,702
ఉత్తీర్ణులైన బాలురు	10,097
బాలుర ఉత్తీర్ణత శాతం	79.49
హాజరైన బాలికలు	11,794
ఉత్తీర్ణులైన బాలికలు	9,954
బాలికల ఉత్తీర్ణత శాతం	84.40
మొత్తం విద్యార్థులు	24,496
ఉత్తీర్ణులైన వారు	20,051
ఉత్తీర్ణత శాతం	81.85

నంద్యాలలో కేటగిరీల వారీగా ఫలితాలు

పాఠశాల	ఉత్తీర్ణత శాతం
ఎయిడెడ్	67.36
బిసి వెల్ఫేర్	94.84
ప్రభుత్వ	60.71
ఆశ్రమ	77.53
కెజిబివి	86.97
మున్సిపల్	63.77
మోడల్	95.14
సోషల్ వెల్ఫేర్	94.78
ట్రైబల్ వెల్ఫేర్	82.85
జడ్పి	71.54

కర్నూలులో కేటగిరీల వారీగా ఫలితాలు

పాఠశాల	ఉత్తీర్ణత శాతం
ఎయిడెడ్	54.55
బిసి వెల్ఫేర్	97.36
ప్రభుత్వ	51.32
ఆశ్రమ	77.38
కెజిబివి	79.47
మున్సిపల్	52.77
మోడల్	70.08
సోషల్ వెల్ఫేర్	88.95
ట్రైబల్ వెల్ఫేర్	65.93
జడ్పి	49.45

ఇంటర్‌లో 'రావుస్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో రావుస్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రావూస్ విద్యార్థులు ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించి నంద్యాల జిల్లాకే వన్నె తెచ్చారని కళాశాల చైర్మెన్ ఏఎంవి.అప్పారావు, డైరెక్టర్ ఎ.మోనీంద్రలు తెలిపారు. సీనియర్ బైపిసిలో ఆకుల మంజులత 991, ఎంపిసిలో నాకని రవితేజ 988, జూనియర్ బైపిసిలో 440 మార్కులకు గాను జెవి.మనోహర్ 436, ఎంపిసిలో 470 మార్కులకు .సుల్తానా 464, వి.సాయి అపు 464 మార్కులతో టాపర్‌గా నిలిచారన్నారు. సీనియర్ బైపిసిలో 991 మార్కులతో పాటు 980పైగా నంద్యాలలో అత్యధికంగా ముగ్గురు సాధించారని, ఆకుల మంజులత 991, మిద్దె వైష్ణవి 983, దండే కేదారేశ్వరి 983 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో 989 మార్కులతో పాటు 980పైన నంద్యాలలో అత్యధికంగా 11 మంది సాధించారని, అందులో చాకలి రవి తేజ 989, బోబేట్ రాఘశేషు కుమార్ 987, శిరసాని శ్రావ్య 985, మారసు ఎల్లా గురు ప్రసాద్ 984, చిన్న కొట్టాల చాకలి మనోజు 984 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపిసిలో 440 మార్కులకు 436తో పాటు 430 పైగా నంద్యాలలో అత్యధికంగా 7 మంది సాధించారు. అందులో జెవి మనోహర్ 436 మార్కులు సాధించగా, ఎస్ఎం హుస్సేన్ 435 మార్కులు, వెంకట సువేదిత 434 మార్కులు, నాయనమర్యా బినోయ్ 433, మార్కులు సాధించారు.

విజయకేతనం చూపుతున్న కళాశాల చైర్మెన్ ఏఎంవి.అప్పారావు, డైరెక్టర్ ఎ.మోనీంద్ర, విద్యార్థినీ విద్యార్థులు

వీరితోపాటు మరో ముగ్గురు 433,431,431 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసిలో 470 మార్కులకు 164 మార్కులతో పాటు 100 పైన నంద్యాలలో అత్యధికంగా 16 మంది సాధించినట్లు పేర్కొన్నారు. సిఈసిలో కే.ఇందర్ 480 మార్కులు, జూనియర్ ఎంఈసిలో జై.తులసీనాధ్ 478 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. సీనియర్ సిఈసిలో షేక అయేషా 965 మార్యులతో టాపర్‌గా నిలిచారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, ఆధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులను అభినందించారు.

విజయవాణి 'విజయకేతనం'

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని విజయవాణి హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని కళాశాల యాజమాన్యం సి. రామ సుబ్బారెడ్డి, కె.వి రామిరెడ్డి, సి. శేఖర్‌రెడ్డిలు బుధవారం తెలిపారు. వారు మాట్లాడుతూ... విజయవాణి హైస్కూల్ విద్యార్థులు ఆరంభం నుండి ప్రతి ఏడాది పదిలో అద్భుతాల ప్రభంజనం సృష్టిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. 2024-25లో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జి. జయంత్ 596/600, డి. రశ్మిత 591/600, ఎస్. అఫ్సినా 590, ఎస్. షాహిద్ ఆఫ్రిద్ 586, ఎస్. అబ్దుల్ రహిమాన్ 585, ఎన్. రాధిక 585, డి. శంషుణ 585, సి. మధు కుమార్ 583, టి. కీర్తన 582, టి. చైతన్య కుమార్ 581, పి. నేహా 580, బి. వెంకటేష్ 580, ఎ. శ్రీజ 577 మార్కులు సాధించారని తెలిపారు. 590కిపైగా మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. 580కిపైగా సాధించిన వారు 13 మంది, 550కిపైగా మార్కులు సాధించిన వారు 52 మంది, 500లకుపైగా మార్కులు సాధించిన వారు 85 మంది విద్యార్థులు ఉండడం అభినందనీయమన్నారు. విజయానికి కారకులైన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.

ఇంటర్ ఫలితాల్లో 'వెలాసిటీ' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న వెలాసిటి చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో వెలాసిటీ విద్యార్థులు మార్కులకు సునామిని సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ మాధవరీత అన్నారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను యశస్వి 464, తనీష్ 461, జాస్మిన్ 460, బైపీసీలో 440 మార్కులకు ఫాతిమా 431, రేష్మ 429, రెహనా భాను 428, సీఈసిలో 500 మార్కులకు సమీర్ 448, జసిన షేక్ 439, సీనియర్ ఎంపీసీలో షేక్ అఫ్షన్ 979, ముస్తఫా అలీఖాన్ 976, షేక్ శామీన్ 958 మార్కులు సాధించారని తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మార్గదర్శకం చేసిన అధ్యాపక, సిబ్బందికి, నిరంతర సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి విభాగంలో తమ విద్యార్థులు అత్యుత్తమ స్థాయి ప్రతిభ కనబరిచారని, ఈ ఫలితాలు భవిష్యత్తులో విద్యార్థులకు గొప్ప ప్రేరణగా నిలవాలని, ఈ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో

'ఎస్‌డిఆర్ ఆకాంక్ష' మార్కుల సునామి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో జి.కావలి జీవన 464, ఎం.కిషోర్ రెడ్డి 460, బైపీసీలో జి.హేమ సుజనా 432, ఎం.మని దీపిక 432, సి.రిషిత 431 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో ఎస్ఎండి సాజిద్ 985, కే.దుర్గ చరిత 984, బైపీసీలో జి జాజి ఓలివా రత్న 981 , డి.వి సాయి కార్తీక్ రెడ్డి 979 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఎంపీసీలో 450 మార్కులకు పైగా 36 మంది, 400 పైగా 62 మంది విద్యార్థులు, బైపీసీలో 420 మార్కులకు పైగా 22 మంది, 400 పైగా 34 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో 950 మార్కులకు పైగా 45 మంది, 900 మార్కులకు పైగా 73 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యర్థినీ, విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను చైర్మన్ యస్. కొండా రెడ్డి అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి కారణం అధ్యాపకులు, అధ్యాపకేతర బృందమన్నారు.

'నేషనల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణం లోని నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. శనివారం విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో బైపిసి గ్రూపులో గురు కిరణ్ 434/440 సాధించి పట్టణంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో దివ్య 979, హసీనా 972 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, కళాశాల అధ్యాపకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఫణి శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంకేతికతతో కూడిన విద్య మా ప్రత్యేకత

- సాయి భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దుర్గేష్

ప్రజాశక్తి - ఆదోని

ఆధునిక ప్రపంచానికి అనుగుణంగానే సాంకేతి కతతో కూడిన విద్యనందించడం సాయి భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రత్యేకత అని స్కూల్ కరస్పాండెంట్ దుర్గేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఎస్‌కెడి కాలనీలోని ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులకు రాకపోకలకు ఇబ్బంది లేని ప్రాంతంలో పాఠశాల నెలకొల్పామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత అర్థమయ్యే రీతిలో విద్యను అందిస్తున్నామన్నారు. రోబోటిక్ విధానంలో 3 నుంచి 10వ తరగతి వరకు ప్రత్యేక విద్య బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి దశలోనే హార్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును పరిచయం చేస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో శ్రీలక్ష్మి 572 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని తెలిపారు. 500కు పైగా మార్కులు 20 మంది, 400కుపైగా 18 మంది, వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అనుభవం, అంకితభావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్య బోధన జరుగుతోందని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ చదువు పట్ల ఆసక్తి పెంచుతూ మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఎలాంటి శబ్ద కాలుష్యం లేని, ప్రశాంత వాతావరణంలో తమ స్కూలు కొనసాగుతోందని, విద్యార్థుల భవిష్యత్తు తమ బాధ్యతగా తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.

వృత్తి విద్యలో చేరండి.. ఉపాధి పొందండి

- పద్మావతి కరస్పాండెంట్ విరుపాక్షి

ప్రజాశక్తి - ఆదోని

మెరుగైన విద్యకు మారుపేరు పద్మావతి ఒకేషనల్ కళాశాల అని, వృత్తివిద్య కోర్సుల్లో మెరుగైన విద్యకు మారుపేరుగా పద్మావతి ఒకేషనల్ కళాశాల నిలిచిందని కళాశాల కరస్పాండెంట్ విరుపాక్షి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇటీవల విడుదలైన ఒకేషనల్ కోర్సు ఫలితాల్లో అరుదైన ప్రతిభ చూపి కళాశాల ప్రతిష్ట పెంచారన్నారు. తమ కళాశాలలో ఎంపిహెచ్‌డబ్ల్యు (ఫిమేల్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఇటి) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విశాలమైన గదులు అనుభవజ్ఞులైన ట్యూటర్లతో బోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తూనే విద్యార్థులకు కోర్సు అనంతరం అప్రెంటీస్ షిప్ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉద్యోగాలు పొంది ఆకర్షణీయమైన వేతనాలు పొందుతున్నారని తెలిపారు. ఇటీవల విడుదలైన ఒకేషనల్ ఫలితాల్లో ల్యాబ్ టెక్నీషియన్‌లో సాయి వైష్ణవి 918, కె.శ్రీరాములు 983, ఎంపిహెచ్‌డబ్ల్యు (ఫిమేల్)లో కవిత 894 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని తెలిపారు. మిగతా విద్యార్థులు 800పైగా మార్కులు సాధించి ప్రతిభ చాటారని చెప్పారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో మొదటి సంవత్సరం ఫలితాల్లో వీరన్న 461, అక్షిత 458, సంధ్య 457 మార్కులు సాధించి టాపర్లు గా నిలిచారన్నారు. మిగతా విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి ప్రతిభ చాటారన్నారు. పదో తరగతి పాస్, ఇంటర్ పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల సమీపంలోని పద్మావతి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగారెడ్డి 9014066760, రాంప్రసాద్ రెడ్డి 9440420785ను సంప్రదించాలని కోరారు.

విజయ కేతనం చూపుతున్న విద్యార్థులు

ఆజాద్ కోచింగ్‌లో సీట్ల సునామీ

ప్రజాశక్తి - ఆస్పరి

నవోదయ, సైనిక్, గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ సీట్ల సునామీ సృష్టించిందని నిర్వాహకులు ఎన్.అజారుద్దీన్ తెలిపారు. ఈఏడాది నవోదయకు 32 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా ఆరుగురు విద్యార్థులు సీటు సాధించారు. విష్ణు మదన్, వర్షిణి, దీపిక, సాయి కార్త్రాయని, భాను ప్రకాష్, విష్ణుప్రియలు సీట్లు సాధించారు. గతేడాది కూడా అబ్దుల్లా, అజీజ్, నాని, చరిత్ర, ధర్మ తేజ నవోదయలో సీట్లు సాధించారు. భారతదేశంలో ఎంతో ప్రతిష్టాష్టకమైన సైనిక్ స్కూల్ 2025 ప్రవేశ పరీక్షల్లో ఆస్పరి మండలానికి చెందిన విద్యార్థులు అర్హత సాధించారు. కెల్.శివ (251), ఎం.విష్ణు మదన్ (242), టి.భవితశ్రీ (238), పి.యశ్వంత్ (230), హంసిక (219), దీపిక (211), కార్త్రాయని (198), లోకేష్ (192), డి.విజయ్ కుమార్ (184), జగదీష్ (172) మార్కులతో ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారు. ఈ ఫలితాలతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 2024లో 15 మంది, 2025లో 21 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచారన్నారు.

నాణ్యమైన విద్యాబోధన

- మెరిసిన 'అమరావతి' విద్యార్థులు

ప్రజాశక్తి - ఆదోని

విజయ కేతనం చూపుతున్న విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో అమరావతి స్కూల్ విద్యార్థులు మెరిశారని స్కూల్ కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో 588 మార్కులు అమరావతి పాఠశాల విద్యార్థి జి.కల్యాణ్ బాబు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. పాఠశాలలో 575 మార్కులు పైగా ఇద్దరు విద్యార్థులు, 550కి పైగా నలుగురు విద్యార్థులు, 520కి పైగా ఐదుగురు విద్యార్థులు 500కి పైగా ఆరుగురు విద్యార్థులు సాధించి 100% ఉత్తీర్ణత మా ప్రత్యేకత అన్నారు విద్యార్థులకు బస్సు సదుపాయము దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నామన్నారు కాలానుగుణంగా వస్తున్న మార్కులకు దీటుగా విద్యా బోధన చేస్తూ చిన్నారుల భవితకు పాటుపడుతున్నామన్నారు పాఠశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని వివరించారు.

ఉత్తమ ఫలితాలు.. 'ఎఫ్ఆర్'తో సాధ్యం

- ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యార్థుల ప్రతిభే లక్ష్యం

- పాఠశాల కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ 2024-25 సంవత్సరానికి మండల టాపర్‌గా నిలిచిందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో, ఉత్తమ విద్యా ప్రమాణాలతో విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకురాడమే తమ లక్ష్యమని పాఠశాల కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడారు. 1990లో ఏర్పడిన పాఠశాల 35 ఏళ్ల విద్యా బోధనలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపిందని తెలిపారు. పదో తరగతి 2025లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు చెప్పారు. దేవనకొండ బండారి అఖిల 556 మార్కులు సాధించగా, పొట్లపాడు ఉప్పర విజయ్ కుమార్ 516, కరివేముల షేక్ నిజాముద్దీన్ 513, దేవనకొండ అక్కల శెట్టి తరుణ్ 506, కుంకనూర్ మాల చరణ్ 501, ఓబులాపురం గొల్ల ఉపేంద్ర 472, దేవనకొండ ఈడిగ లాస్యశ్రీ 467, షేక్ మన్సూర్ బాష 460 మార్కులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాల సాధనకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశాలమైన ప్రాంగణం, ఆహ్లాదకరమైన వాతావరణం అనుభవజ్ఞులైన, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో మంచి విద్య విధాన బోధన అందిస్తున్నామన్నారు. 2025 విద్యా సంవత్సరానికి గాను దేవనకొండకు చెందిన ఈడిగ శివకుమార్ నవోదయకు, ఎపి గురుకుల పాఠశాలలకు దేవనకొండకు చెందిన స్వప్న, విశాల్, కరివేములకు చెందిన రెహాన్ ఎంపికయ్యారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, అబాకస్‌లో ప్రత్యేక శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు తగ్గట్టుగా బస్సు సౌకర్యం, తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నామన్నారు. ఆటలు, పాటలు, చిత్రలేఖనం, కంప్యూటర్, కెరియర్ గైడెన్స్, వాక్చాతుర్యం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వంటివి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు వల

- వేట మొదలుపెట్టిన కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థలు
- రాయితీల పేరుతో ఉక్కిరిబిక్కిరి
- విసిగిస్తూ వెంటాడుతున్న వైనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థలు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వల వేస్తున్నాయి. గత నెల నుంచే ఎల్‌కెజి, నర్సరీ తరగతులకు అడ్మిషన్ల కోసం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు లక్ష్యాలను నిర్దేశించారు. దీంతో టీచర్లు ఇంటింటికీ తిరిగి అడ్మిషన్ల కోసం వెంట పడుతున్నారు. జూనియర్ కళాశాలల ప్రతినిధులు ఏకంగా గ్రామాల్లో మధ్యవర్తులను పెట్టుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కాలేజీల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల తల్లిదండ్రుల నెంబర్లు సేకరించి మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు, ఫోన్లు చేస్తూ విసిగిస్తూ వెంటాడుతున్నారు...

నిబంధనల ప్రకారం గతంలో పదో తరగతి ఫలితాల అనంతరం అడ్మిషన్ల కోసం కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థలు తమ సిబ్బందికి లక్ష్యాలు విధించి అడ్మిషన్లు సేకరిస్తుంటాయి. ప్రస్తుతం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. అడ్మిషన్ రిజర్వ్ చేసుకుంటే రాయితీలిస్తామని ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లు చెబుతున్నాయి. వివిధ కోర్సులను ప్యాకేజీగా రూపొందించి 20 నుంచి 40 శాతం వరకూ ఆఫర్ చేస్తున్నాయి. విద్యార్థుల స్థాయిని బట్టి అడ్మిషన్లు సేకరిస్తున్నాయి. కర్నూలు జిల్లాలో 745 ప్రయివేటు పాఠశాలలు, 82 ప్రయివేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. రెండేళ్లుగా జూనియర్ ప్రభుత్వ కాలేజీలలో ఫలితాలు తలకిందులైన నేపథ్యంలో ఆర్థిక పరిపుష్టత లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసైనా మంచి కాలేజీలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులు యోచిస్తున్నారు. దీనిని క్యాష్ చేసుకునేందుకు కార్పొరేట్, ప్రయివేటు కాలేజీల నిర్వాహకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. విద్యార్థులను ఎలాగైనా తమ కళాశాలలో చేర్చుకునేందుకు ఇంటింటా ఫోన్, ఎస్ఎంఎస్ ద్వారా అప్పుడే ప్రచారం మొదలు పెట్టారు. బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తమ కళాశాలలో ఉత్తమ బోధనతో పాటు ఫలానా ప్రత్యేకతలు ఉన్నాయని, చేరితే రాయితీలు ఇస్తామని ఊదరగొట్టేస్తున్నారు. విద్యార్థుల చిరునామా, ఫోన్ నెంబర్లను ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, ఆయా పాఠశాలల నుంచి ఇప్పటికే సేకరించారు. ఆ విద్యార్థి మార్కులు, కుటుంబ ఆర్థిక స్థోమతను తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు విద్యాసంస్థల ప్రతినిధులు స్థానికంగా నియమించుకున్న మధ్యవర్తుల ద్వారా నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళుతున్నారు. తమ కళాశాలలో చేర్పితే ఫీజు రాయితీ ఇస్తామని, సౌకర్యాలు కల్పిస్తామని, పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని, ఆలస్యం చేస్తే సీట్లు దొరకవని ఊదరగొడుతున్నారు. మరో వైపు ఉపాధ్యాయుల ద్వారా గాలం వేస్తున్నారు. కర్నూలు జిల్లాలోని అన్ని ప్రాంతాలతో పాటు విజయవాడ, విశాఖపట్నం విద్యాసంస్థలు ప్రత్యేకంగా మధ్యవర్తులను నియమించుకుని, వారి ద్వారా ప్రచారం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తమ సంస్థలు ఉన్నాయని, జిల్లాలోనే కళాశాల శాఖ ఉందని, అందులో చేరాలని ఒత్తిళు తెస్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు తామేమీ తక్కువ కాదని జిల్లాలోని పలు ప్రయివేటు కళాశాలలు కూడా విద్యార్థులపై వల వేస్తున్నాయి. ఈ ప్రచారంలో తమ కళాశాలలో ప్రత్యేకంగా ఎంసెట్, ఎఐఇఇఇ, జెఇఇ మెయిన్స్, ఎన్ఐటి శిక్షణ ఇస్తామని, పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆశ చూపుతున్నారు.

సంబంధిత కళాశాలలపై చర్యలు

ప్రయివేటు కళాశాలల వారు ఎవరైనా విద్యార్థులను, తల్లిదండ్రులను బలవంతపెట్టి అడ్మిషన్లు చేయిస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత కళాశాలలపై చర్యలు తీసుకుంటాం.

- గురవయ్య శెట్టి, ఆర్ఐఓ.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నాం

ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలూ తీసుకున్నాం. ఎవరైనా ప్రయివేటు విద్యా సంస్థల ప్రతినిధులు బలవంతంగా అడ్మిషన్లు చేయిస్తున్నట్లు మా దృష్టి తెస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

- శామ్యూల్ పాల్, డిఈఓ.

అక్షరశ్రీ కళాశాల విజయ దుందుభి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తాచాటారు. సీనియర్ బైపిసి విభాగంలో అనూష 990/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. సీనియర్ బైపిసిలో అమీనా కతీబ్ 984/1000, ఉమ్మి సల్మా 982/1000, ఎంపిసిలో కష్ణశ్రీ 989/1000, జయశ్రీ 987/1000, కీర్తి 984/1000, జూనియర్ ఎంపిసిలో మనోజ్ 465/470, అభిషేక్, అక్షయ 464/470, జూనియర్ బైపిసిలో నదియా ఫాతిమా, నూర్ నిషా 432/440 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

'నోబుల్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఆదోని

వృత్తి విద్య కోర్సుల ఫలితాల్లో నోబుల్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ సంగటి దేవదానం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారన్నారు. ఉమ్మి ఐమాన్ రెండో సంవత్సరం ఫిజియోథెరపీలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం (988/1000) సాధించారని చెప్పారు. నర్సింగ్ (ఎంపిహెచ్‌డబ్ల్యు)లో బి.ఆస్మా 963/1000, నర్సింగ్‌లో షమాబాను 953/1000, శర్ఫాన్ 950/1000, ఈ.రవి మెడికల్ ల్యాబ్ (ఎంఎల్‌టి)లో 940/1000, కె.భువనేశ్వరి 912/1000, పి.గౌషియా 911/1000 చొప్పున మార్కులు సాధించారని చెప్పారు. మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యు నర్సింగ్ ఐషా సిద్దికా, 493/500, బి.శ్రీలత 492/500 కె.పద్మావతి 490/500, మెడికల్ ల్యాబ్ (ఎంఎల్‌టి)లో కె.నిఖిత 488/500, ఎం.మల్లేశ్వరి 482/500, సి.దీపిక 481/500 మార్కులు సాధించి ప్రతిభ చూపారన్నారు. ఫిజియోథెరపీలో ఎస్ సానా తబసుమ్ 438/500, వడ్డే ఈరన్న 423/500, బి.వైష్ణవి 416/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. అనుభవజ్ఞులై అధ్యాపకుల చేత బోధన,తరచుగా ప్రాక్టికల్ తరగతులు మా ప్రతేకత అన్నారు అల్లదకరమైన వాతావరణంలో విశాల గదుల్లో విద్యాబోధన జరుపుకుంటున్నారు.కోర్సు ఆనంతనరం ఆఫ్రెండ్షిప్ సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వ వైద్యశాఖలోను, ప్రవేటు ఆసుపత్రులలో ఎంతోమంది ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారన్నారు వత్తి విద్య అభ్యసించి త్వరగా ఉపాధి పొందాలని కోరారు. ప్రిన్సిపల్ అబ్దుల్ బాషా, అధ్యాపకులు డాక్టర్ ఖాలిక్, డాక్టర్ సలోమి, ప్రీతి, స్రవంతి, సురేష్, త్యాగరాజు, సౌజన్య, విజయ కుమారి, రాజరంగా, రంగన్న పర్యవేక్షణ ఉంటుందన్నారు.

విజయకేతనం చూపుతున్న విద్యార్థులు

'నేషనల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో నేషనల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని జిఎస్ఆర్, నేషనల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారన్నారు. మొత్తం 153 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 149 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి స్థానాన్ని రిత్విక సాయి 581, ద్వితీయ స్థానాన్ని మనస్విని 576, తతీయ స్థానాలను హాసిని, జి.భాస్కర్ 569 సాధించారని వివరించారు. ఇంతటి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులును అభినందించారు.

జిఎస్ఆర్‌లో నాణ్యమైన ప్రమాణాలతో విద్య

ఆదోని పట్టణ శివారులోని ఆస్పరి రోడ్డులో జిఎస్ఆర్ రెసిడెన్షియల్ స్కూల్లో నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన గదుల్లో విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. బస్సు సౌకర్యం, హాస్టల్ వసతి ఉందన్నారు. చిన్నారులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడమే కాకుండా ప్రత్యేకంగా కేర్ టేకర్ పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు.

అక్షరశ్రీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

అక్షరశ్రీ విద్యాసంస్థల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపారు. కె.గౌతమి నంద 597 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచారు. అలాగే దిశా గౌడ్ (596), సంజన (595), మనస్విని (593), విజయ నాథ్ రెడ్డి (593), హర్షిత (592), లలిత (592), జశ్వంత్ (592), రోషన్ (592), జాహ్రా ఖతీబ్ (591), ఆకాష్ రెడ్డి (590) సాధించి విజయ శంఖారావం మోగించారు. ఉత్తమ ఫలితాలకు కషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సహకరించిన వారి తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ ఎం.మేఘనాథ్‌రెడ్డి అభినందనలు తెలిపారు. నెట్టేకల్ రోడ్డులో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన గదుల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ అక్షరశ్రీ వర్ధిల్లుతోందని కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచేలా శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు రెసిడెన్షియల్ సదుపాయం కూడా కల్పిస్తున్నామని వివరించారు. తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తున్నాం
- తరగతి గదిలో డిజిటల్ బోర్డు ఏర్పాటు
- ప్రజాశక్తితో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య

ప్రజాశక్తి-ప్రత్యేక ప్రతినిధి కర్నూలు

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రసాంకేతిక విద్యను విద్యార్థులకు అందిస్తున్నాం. డబ్బుచెల్లించి మాసంస్థలో చేరిన ప్రతి విద్యార్థికి విజ్ఞానాన్ని అందిస్తున్నాం. అందుకే 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తరగతి గదిలో డిజిటల్ బోర్డు ఏర్పాటు చేశాం. ప్రతి ఒక్కరికి జయాపజయాలను సమానంగా చూసేశక్తి అలవాటు పడాలనేది మాతపన. విద్య ఈ సంఘంలో బతడానికి ఒక ఉపకరణం కావాలి. చదువే సర్వస్వం అనుకోకూడదు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి పునాదులు వేసి ఉన్న విద్యాసంస్థలను స్థిరంగా నడపడమే లక్ష్యం. అని రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య అన్నారు. ప్రజాశక్తి 2025 ఎడ్యుకేషన్ స్పెషల్‌కు ఆయన ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధితో ముఖాముఖి మాట్లాడారు. ఆయన మాటల్లో.....

విద్యాసంస్థలనే ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది.?

జి.పుల్లయ్య : ఒక వ్యక్తిని తయారు చేస్తే కొన్ని తరాలు బాగుపడే అవకాశం ఉంది. సమాజానికి ఎంత సర్వీసు ఇస్తే అంతబాగుంటుందని నమ్ముతాం. సమాజంలో ప్రతి వ్యక్తి , సంస్థ బాగుండాలి. సమాజ నమ్మకాన్ని చూరగొనాలి. ఆ ప్రయత్నమే చేస్తున్నాం. ప్రతి విద్యార్థికి సెల్ఫ్‌కాన్ఫిడెన్స్ కలిగించాలి. జయాపజయాలను సమానంగా చూసేశక్తి అలవాటు పడాలి. విద్య ఈ సంఘంలో బతడానికి ఒక ఉపకరణం కావాలి. చదువే సర్వస్వం అనుకోకూడదు. బయట పరిస్థితులకు అనుగుణంగా బతకడానికి సమాజానికి ఉపయోగపడటానికి విద్యాసంస్థలను ఏర్పాటు చేశాం. 1970 నుంచి 1982 వరకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునికిగా పని చేశాను. బదిలీలు కావడం, వ్యక్తిగత స్వేచ్ఛను కోరుకోవడం వలన విద్యాసంస్థల వైపు వచ్చాను. అభ్యుదయ భావాలు, కమ్యూనిస్టులతో కలిసి పనిచేసే అవకాశం, మా పూర్వీకులలో మా బాబాయ్ అసెంబ్లీలో క్లర్కుగా పని చేసేవారు. ఆయన ఇన్‌స్పిరేషన్ చదువు, సమాజ అధ్యయనం వైపు నడిపించాయి.

విద్యారంగంలో వచ్చిన మార్పులను ఎలా అందిపుచ్చుకుంటున్నారు?

పుల్లయ్య : విద్యారంగంలో చాలా పెద్ద మార్పులు వచ్చాయి. కరోనా సమయంలో ఆన్‌లైన్ క్లాసులు , ఇంటికే విద్యార్థులు పరిమితం కావడం వంటివి చూశాం. ప్రభుత్వం కూడా కొత్తతరహాలో పోవాలని చూస్తుంది. దానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులకు అవినేర్పాలనే ప్రయత్నం చేస్తున్నాం. ప్రతి క్లాసుకు డిజిటల్ బోర్డు ఏర్పాటు చేశాం. దాని ఖరీదు ఒక్కోటి రూ.1,60,000 ఉంటుంది. గతంలో ప్రొజెక్టర్ ద్వారా కొత్తకోణంలో బోధించేవాళ్లం. 10 సంవత్సరాల నుంచి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం. 4వ తరగతినుంచి 10 వరకు డిజిటల్ బోర్డు ఏర్పాటు చేశాం. బోర్డు తయారు చేసిన వారితో ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించాం. డిజటల్ బోర్డు వలన ఒక చిత్రం చూపించాక అది ఎలా పని చేస్తుంది అనే విజువల్ ద్వారా విద్యార్థికి చాలా సులభంగా అర్థమయ్యేలా చెప్పే అవకాశం ఉంది. ఉదాహరణకు గుండె పని చేసే విధానం దాని లోని భాగాలు విద్యార్థికి బాగా వివరించడానికి డిజిటల్ బోర్డు ఉపయోగపడుతుంది. మాకు ఉన్నత విద్యా సంస్థలు ఇంజనీరింగు లాంటివి ఉన్నందున అక్కడే వచ్చే ఆధునిక టెక్నాలజీని కిందిస్థాయి విద్యార్థులకు అడ్వాన్సుగా వారిస్థాయికి తగినట్లు అందుబాటులోకి తెచ్చి నేర్పిస్తున్నాం.

జి.పుల్లయ్య , రవీంద్ర విద్యాసంస్థల వ్యస్థానకులు

విద్యాసంస్థలను విస్తరించడం వెనుక ఉన్న రహస్యమేమిటి?

పుల్లయ్య : ఉపాధ్యాయులు, సిబ్బందిని ఒక కుటుంబంలాగా చూస్తాం. వారి సాదక బాధలను ఎప్పటికప్పుడు వింటాం. డబ్బు కట్టిన వారి పిల్లలకు తగిన జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయుల మైండ్‌సెట్‌ను కూడా అందుకు అనుగుణంగా ఉండేలా చూస్తాం. వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ యిస్తాం. వెనుకబడటానికి కారణాలను తెలుసుకుంటాం. కుటుంబ వాతావరణం, తల్లిదండ్రులు, ఎలాంటి స్నేహితులతో ఉన్నారనేవి పూర్తిగా ప్రతి విద్యార్థిని అవగాహన చోసుకోవడానికి ప్రయత్నిస్తాం. ఏకారణం చేత విద్యార్థి వెనుకబడినాడో వారికి తగిన విధంగా సూచనలు , సలహాలు విద్యార్థితో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తుంటాం.

స్కూలుతో పాటు ఏఏ కళాశాలలను నిర్వహిస్తున్నారు?

పుల్లయ్య : ఇంటర్ , డిగ్రీ, ఇంజనీరింగు కళాశాలలను కూడా నిర్వహిస్తున్నాం. ఇంజనీరింగులో సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సిఎస్ఇ, ఏరోనాటికల్ తప్ప ఉన్న అన్నింటిని నిర్వహిస్తున్నాం. కళాశాల చదువులో కూడా విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం అధ్యయనం చేస్తూ, అవగాహన చేసుకుని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తున్నాం.

భవిష్యత్తు ప్రణాలిక ఏమిటి?

పుల్లయ్య: ఉన్న విద్యాసంస్థలకు నాణ్యతగా నిర్వహించడం ప్రథమ లక్ష్యం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించేలా చూస్తాం. అటల్ థింకరింగ్ ల్యాబ్ నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం విద్యలో తెస్తున్న మార్పులను అనుసరిస్తూనే. మా శక్తిమేరకు విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి పునాదులు వేస్తాం.

ప్రజాశక్తి పత్రిక పట్ల మీ అభిప్రాయం ఏమిటి?

పుల్లయ్య : ప్రజల పత్రిక.ఉన్న విషయాలను నిష్పక్షపాతంగా సమాచారం చేరవేస్తున్నారు. మంచి వ్యాసాలు వస్తుంటాయి. ప్రజాశక్తి పత్రిక మరింత అభివృద్ధి చెందాలని. కోరుకుంటున్నా. మరిన్ని వార్షికోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి.

జీవితానుభవాల్లోంచి కథలు రావాలి

పోతుగడ్డ దర్శకుడు రక్షవీరం

కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సినీమాలు తీస్తున్న టాలీవుడ్ నిర్మాతలు అరాకొరా సక్సెస్ అవుతున్నారు. కొన్ని మంచి చిత్రాలు తీయాలన్న సంకల్పం ఉన్నా థియేటర్లు దొరకక నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నచిత్రాలకు వరంలా మారింది. ఓటిటి ప్లాట్‌ఫాం.ఆన్‌లైన్‌లో విడుదలచేసి నిర్మాతలు కోట్లు గడిస్తున్నారు. పెద్దపెద్ద నిర్మాణ సంస్థలు కూడా ఒటిటి ప్లాట్ ఫాంలో సినిమాలు నిర్మించి విడుదల చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లోనూ సినిమారంగంలోకి యువతరం దూసుకొచ్చి గొప్ప సినిమాలు నిర్మిస్తున్నది. కర్నూలుకు చెందిన దర్శకలు ఇటీవల 24 సినిమా స్ట్రీట్ ప్రొడక్షన్లో నిర్మించిన ఫ్యాక్షన్ ప్రేమకథాచిత్రం పోతుగడ్డ. ఇది ఓటిటిలో అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నది. కర్నూలుకు చెందిన రక్షవీరం అనే దర్శకుడు అరుదైన ప్రేమకథతో ఫ్యాక్షన్ నేపథ్యంలో సినిమా తీశారు. ఈ చిత్రాన్ని ఈటీవినిర్మంచగా ఈటివి విన్ ఓటిటి ప్లాట్‌ఫాంలో విడుదల చేశారు. ఈ చిత్ర దర్శకులు కర్నూలుకు వచ్చారు. ఆయనను ప్రజాశక్తి పలకరించింది.

మీ సొంతూరు?

మా సొంతూరు కర్నూలు

సినిమా రంగంపై ఆసక్తి ఎలా కలిగింది?

సినిమా దగ్రేట్ ఫ్రీడమ్ ఆఫ్ ద గ్రేట్ ఎక్స్‌ప్రెసన్. ఈ భూమ్మీద నేను అందరిలాగే పుట్టినా, నాలో కలిగే భావాలు నాకు మాత్రమే సొంతం. ఆ భావాలకు దృశ్యరూపం ఇవ్వడానికి ఏదైతే బాగుంటుందని చిన్నప్పటినుంచి కథలు, కథానికలు, నాటకాలు, నవలలలు, రేడియో, టివి వీటన్నిటిని శోధిస్తూ ముందుకు వెళ్తుంటే... సినిమా ఒక్కటే నా భావాలని గొప్పగా ఆవిష్కరించే అద్భుతమైన మాధ్యమం అని అనిపించి సినిమా రంగం వైపు వచ్చాను.

ఎన్నేళ్లుగా సినీ పరిశ్రమలో ఉన్నారు?

(నవ్వుతూ) 25 సంవత్సరాలుగా..

ఏయే సినిమాలకు ఏయే హెూదాల్లో పని చేశారు?

ప్రేమంటే ఇదేరా, కలిసుందాంరా.. సినిమాల రచయిత దీన్‌రాజ్ దగ్గర, పరుచూరి బ్రదర్స్ దగ్గరా, రచయిత వీరుపోట్ల దగ్గరా అసిస్టెంట్ రచయితగా, దర్శకత్వ శాఖలో ఎంఎస్ రాజు ప్రొడక్షన్లో వర్షం, నువ్వు వస్తానంటే నేనొద్దంటానా, పౌర్ణమి, ఆట, వాన కామాక్షి ఆర్ట్స్ శివప్రసాద్ రెడ్డిబ్యానర్లో 'నేనున్నాను' మొదలైన చాలా సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేశాను. ఆ అనుభవం ఇప్పుడు నేను సినిమా తీయడానికి చాలా గొప్పగా ఉపయోగపడిరది.

ప్రస్తుతం ఏ సినిమాలకు డిమాండ్ ఉంది?

ప్రస్తుతం ప్రేక్షకుడు సినిమాకు వినోదం కోసమే వస్తున్నాడు. కాకపోతే ఆ ఎంటర్‌టైన్, కామెడీ సినిమాలో దొరకవచ్చు, యాక్షన్ సినిమాలో దొరకొచ్చు, హ్యూమన్ ఎమోషన్స్‌ని చెప్పడంలో దొరకవచ్చు, కాబట్టి ఏలా తీసుకున్నా ప్రేక్షకుణ్ణి ఇవాళ కట్టిపడేసే కథ ఉంటేనే ప్రేక్షకుడు సినిమాకు వస్తున్నాడు. ముఖ్యంగా డ్రామా, ప్రేక్షకుడిని కట్టిపడేసే విధంగా ఉండాలి. నిజజీవితానికి దగ్గరగా ఉండాలి అట్లాంటి సినిమాలకే ఆదరణ.

ఓటిటి ప్లాట్ ఫామ్ వచ్చాక సినీ పరిశ్రమ ఎలా మారిపోయింది?

మనదేశంలో ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో సినిమా అనేది ఎంటర్‌టైన్‌మెంట్ మాధ్యమంలో మొదటిస్థానంలో ఉండేది. ఇప్పుడు కూడా మొదటి స్థానంలోనే ఉంది. కాకపోతే డిజిటలైజేషన్ అయిన తర్వాత థియేటర్‌లోని సినిమా చేతిలోని మొబైల్ లోకి వచ్చేసింది. వేల జీవితాలు, లక్షల క్యారెక్టర్లు, కోట్ల కథలు. తమ పనులు చేసుకుంటూనే రోజుకి రెండు మూడు సినిమాలు చూసేస్తున్నారు. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ అతిగా అందుబాటులోకి వచ్చేసరికి దానిమీద మక్కువ రోజురోజుకి తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాలలోనే ఫిల్మ్ మేకర్స్ మరింత కఠినమైన శ్రమతో, మరింత శ్రద్ధతో తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కంటెంట్ బాగుందంటే ఎన్ని రోజులైనా ఏ ప్లాట్ఫామ్ మీదైనా ప్రేక్షకులు చూడటానికి ఎప్పుడూ ముందుంటున్నాడు. ఇది ఎవల్యూషన్ దీనిని అర్థం చేసుకొని, మారిన పరిస్థితులకు తగ్గట్టు సినిమాని రూపొందిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుడికది చేరుతుంది.

ఎటువంటి కథలకు డిమాండ్ ఉంది?

హ్యూమన్ ఎమోషన్స్ అండ్ డ్రామా..మనం చూస్తున్న, అనుభవిస్తున్న జీవితాల్లోంచి కథను తీసుకోగలిగితే. అంటే సత్యజిత్ రే దగ్గర నుంచి ఇదిగో రాజమౌళివరకు అందరు దర్శకులు నిజజీవితానికి దగ్గరగా కథను, క్యారెక్టర్స్‌ను డిజైన్ చేసుకుంటేనే అవి ప్రేక్షకుడిని రీచ్ అవుతున్నాయి. ప్రేక్షకుడు కూడా వాటి పట్ల మక్కువ చూపిస్తున్నాడు. కొంత లార్జర్ ధ్యాన్ లైఫ్‌నీ గొప్పగా ప్రేక్షకుడి మనసును ఆకట్టుకొనే దిశలో క్రియేట్ చేసినా... డ్రామాను మిస్ అవ్వని కథలనే అటువంటి క్యారెక్టర్ల చుట్టూనే కథను రాసుకొని ఆడియన్స్‌కు దగ్గర అవ్వాల్సిన పరిస్థితులే ఉన్నాయి.

పోతుగడ్డ సినిమా మీరు ఆశించినంత సక్సెస్ అయ్యిందా?

సక్సెస్ అయ్యింది. పోతుగడ్డ సినిమాను నేను తీయడంలో సక్సెస్ అయ్యానని నా ప్రొడక్షన్ హౌస్, నా టెక్నీషియన్స్, టార్గెట్ ఆడియన్స్‌గా ఎవరినైతే ఆశించి ఆ సినిమాను తీశానో అందరూ కూడా సక్సెస్ అయ్యారని అభినందించిన వారే. ఇక సినిమా సక్సెస్ విషయానికొస్తే థియేటర్లో సినిమా రిలీజ్ అయితే ఇన్ని రోజులు ఆడింది ఇంత వసూలు చేసింది అని లెక్క కట్టి చెప్పడానికి ఒక అవకాశం ఉంటుంది. ఒటిటి ప్లాట్ఫామ్స్ దగ్గరికి వచ్చేసరికి ఇన్ని రోజులని ఇన్ని డబ్బులు వచ్చాయని కొంత చెప్పడానికి అవకాశం తక్కువ. ఎందుకంటే పోతుగడ్డ సినిమాను చూస్తూనే ఉన్నారు, డబ్బులు వస్తూనే ఉన్నాయి . కాబట్టి దీనిని సక్సెస్ అని చెప్పడం కన్నా మంచి సక్సెస్ అని చెప్పొచ్చు.

కొత్త ప్రాజెక్టులేంటి?

పెద్ద ప్రొడక్షన్ హౌస్ లో రెండు కథలు డిస్కషన్స్ జరుగుతున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాగా, పెద్ద హీరోలతోనే ఉంటాయి. అవి కాకుండా లో బడ్జెట్ ఫిలిమ్స్ థియేటర్లో రిలీజ్ చేయడం కోసమే ఇంకో రెండు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి, అలాగే చేస్తున్న ఒటిటినుంచి కూడా రెండు మూడు ఆఫర్స్ ఉన్నాయి. ఏదేమైనా థియేటర్లో మంచి సినిమా చేయాలనే నా టీంతో కలిసి కథల్ని సిద్ధం చేసుకుంటున్నాను.

-ప్రజాశక్తి కర్నూలు కల్చరల్

పోతుగడ్డ షూటింగులో ఓ సన్నివేశంలో దర్శకులు రక్షవీరం

సెల్‌పోన్లకు దూరంగా ఉంచాలి

- పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పాల్సింది తల్లిదండ్రులే - వికాస్ విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ యుగంధర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

తల్లిదండ్రులు పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని, పెద్దలు, ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలు నేర్పాలని కర్నూలు నగరంలో మద్దూరు నగర లక్ష్మి నగర్‌లోని వికాస్ విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ యుగంధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యుగంధర్ ప్రజాశక్తితో మాట్లాడారు. పిల్లలు స్కూల్లో చదువు మాత్రమే నేర్చుకుంటారని చెప్పారు. పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పాల్సింది తల్లిదండ్రులేనని అన్నారు. పిల్లలతో తల్లిదండ్రులు మరింత సమయం గడిపి వారికి పెద్దలకి ఎలా గౌరవం ఇవ్వాలో నేర్పితే చాలు వారి ప్రవర్తనలో మార్పు రావడం గమనించవచ్చని తెలిపారు. అది రావాలంటే ముందుగా తల్లితండ్రులు కూడా స్కూళ్లను వ్యాపార సంస్థలుగా చూడకూడదని చెప్పారు. ముందుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలని, అప్పుడే పిల్లలకు కూడా ఉపాధ్యాయుల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. స్కూళ్లు అంటే రీల్స్ చేయడం కాదన్నారు. తల్లితండ్రుల సహకారం, ప్రోత్సాహంతోనే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని తెలిపారు. పిల్లల్లో వినయం, విధేయత, ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే ఓర్పు, సహాయం, కృతజ్ఞతాభావం పెంపొందించడం వంటివి మొదటగా నేర్పాలన్నారు. విద్యాలయం అంటే గుడితో సమానం అని వివరించాలన్నారు. సమాజంలో స్కూల్ అంటే వ్యాపార సంస్థలుగా చూడకుండా వాటిని విద్యార్థులను తీర్చిదిద్దే కోవెలగా చూడాలన్నారు. తల్లితండ్రులు వారి పిల్లలకు చదువు మాత్రమే చెప్పే కార్పొరేట్ విద్యా సంస్థలు కన్నా చదువుతో పాటు విలువలను నేర్పే పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి రోజు ఒక కొత్త రోజు అని, నిన్న ఉన్నట్లు ఈ రోజు ఉండదన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజూ ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలన్నారు. కష్టపడితేనే అత్యధిక మార్కులు సాధించడం సాధ్యమవుతుందన్నారు. అత్యధిక మార్కులు ఊరకే రావని, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ, నాణ్యమైన చదువును అందిస్తున్నామని చెప్పారు. 25 సంవత్సరాల అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో తమ స్కూల్‌లో విద్యార్థులకు బోధన అందిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలను 2005లో స్థాపించామన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థి 592 మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు. తమ స్కూల్ లో దాదాపు 50శాతం విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయన్నారు. పిల్లలకు ఏమి ఆలోచించాలో కాకుండా ఎలా ఆలోచించాలో నేర్పాలనే ఆలోచన మీద, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, పూర్తిస్థాయి ఎదుగుదల ఉంటాయయని బలంగా విశ్వసించడం వల్ల ఈరోజు ఈ విజయాన్ని అందుకున్నామని తెలిపారు. తమ స్కూల్‌లో విద్యార్థులు బి.మనో సాయి 592, ఎస్.బాలాజీ, ఎస్ఎం.డి ఫజిల్ హుసేన్, వి.జాస్మిన్ 587, ఎం.లావణ్య 586, సిహెచ్ సాయి అభినయ 584, జి.రేణుకా 576, ఎం.రిషికా రాజ్ 568, ఎస్.సజియా భాను 565 మార్కులు సాధించారని తెలిపారు.

అద్భుత ఫలితాలకు కేంద్రం ఆదిత్య నిలయం

కరస్పాండెంట్ వాసుదేవయ్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

అద్భుత ఫలితాలకు కేంద్ర బిందువు శ్రీ ఆదిత్య నిలయమని శ్రీ ఆదిత్య విద్యా నిలయం కరస్పాండెంట్ వాసు దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం కూడా అతిసాధారణ విద్యార్థులతో అత్యుతమ మార్కులు సాధిస్తూ విజయపరంపర కొనసాగిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి తోడ్పాటవుతున్న విద్యార్థులకు ఈ ప్రోత్సహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2025 ఫలితాల్లో ఆదిత్య విద్యా నిలయం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుతమ ఫలితాలను సాధించారని చెప్పారు. పి.పూజిత 591 మార్కులతో మొదటి స్థానంరాగా జి.బిందు మాధవి 574 మార్కులతో ద్వితీయ, బి. కార్తీక్ 571 మర్కులతో తృతీయ, కె. దిలీప్, షాలిని 570 మార్కులు, కె.శివకోటేశ్వరప్ప 566, జి. సంతోష్ కుమార్ 564, జోష్న 559, రేహాన 554వంటి ఉత్తమ మార్కులతో పాటు 500 మార్కులకు పైగా 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 92శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ వాసుదేవయ్య

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో , అధ్యాపకులతో కరస్పాండెంట్ వాసుదేవయ్య

మా ప్రత్యేకతలు:

ప్రయోగాత్మక పరిశీలనతో కూడిన బోధన

- ఆంగ్ల భాషను మెరుగుపరచడానికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం.
- గణిత పరిజ్ఞానం కోసం అబాకస్ వేదిక్ మాథ్స్ ద్వారా విద్యా బోధన
- ఐఐటి ఫౌండేషన్
- ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ , వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ
- లిపి పరిజ్ఞానం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.
- ఏకాగ్రతను పెంపొందించే యోగా క్లాసులు
- సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులను ప్రోత్సహించడం
- శారీరక, మానసిక అభివద్ధి కోసం క్రీడలు
- బస్సు సౌకర్యం కలదు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో సాయి సుబ్బయ్య రవీంద్ర ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు మాధవి నగర్‌లో రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు , రెవెన్యూ కాలనీలో రవీంద్ర టాలెంట్ స్కూల్స్ ఎస్ఎస్‌సి ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య తెలిపారు. పిబివి.సుబ్బయ్య మాట్లాడుతూ తమ విద్యార్థులు సిహెచ్. విజ్వల్ (584), పి.చరణ్ (579), మునవ్వర్ హుస్సేన్ (572), యస్. యశ్వంత్ (570), ఎం.అబ్దుల్ అఫాన్ (568), కె. తేజేశ్వర్ (568), కె. భవన(566), కె.జగన్(565), సి పార్వతమ్మ (563), కె. ఉమేష్ (555), ఎస్ రుహిన. మాహీన్ (553), బిజె. తరుణ్ (550), వీరితో పాటు 500 మార్కులకు పైగా 21 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలతో కార్పోరేట్లకు ధీటుగా నిలిచామని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులను అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ శారద దేవి, కో ఆర్డినేటర్స్ బాలు, సుభద్ర, నాగేంద్ర, సౌజన్య, అక్తర్ బేగం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు సెయింట్ లూడ్స్

ప్రజాశక్తి - కర్నూలు

క్రమశిక్షణకు మారుపేరు విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభకు సోపానం సెయింట్ లూడ్స్ స్కూల్ అని పాఠశాల కరస్పాండెంట్ వి.సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ మర్యాదగుణం పెద్దలపై గౌరవం తదితర అంశాలను నేర్పిస్తూ ఉత్తమ శిక్షణ ద్వారా ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్‌గా సెయింట్ లూడ్స్ విద్యార్థులు నిలిచారని ఆయన ఆనందాన్ని వెలిబుచ్చారు. 2019-2020 నుండి నూతన యాజమాన్యం సరికొత్త ఆలోచనలో ప్రతి సంవత్సరం ఎంతో మంది పేద మధ్యతరగతి, ఎపిఆర్ పాఠశాలలు, నవోదయ పాఠశాలలు ఎంపిక కోసం ప్రత్యేక కోచింగ్ ఇస్తూ ఎక్కువ సీట్లను కైవసం చేసుకుంటూ ముందుకెళ్తూ క్రమశిక్షణకు మారుపేరుగా ప్రత్యేక గుర్తుంపు సాధించిన విద్యా సంస్థగా సెయింట్ లూడ్స్ పాఠశాల నిలిచిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి 2025 ఫలితాలలో 100శాతం ఫలితాలను సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్.రాఘవేంద్ర భరత్ 564 అత్యధిక మార్కులు పొందగా, ఎం. సనా ఆఫ్రిన్ 552, జి. ప్రశాంత్ 545, కె.మదన్మోహన్ 539, ఆర్.తరుణ్ 529, వి.సుమంత్ 506 ఉత్తమ ఫలితాలు సాధించారని, 78 శాతం విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారని అన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. యశస్వి 2024- 2025 స్కాలర్‌షిప్ ద్వారా 12 మంది బిసి విద్యార్థులు రూ.75 వేలు అందుకున్నారు. కార్పొరేట్ స్థాయిలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సువిశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ తరగతి గదులు, అన్ని సబ్జెక్టులో ప్రత్యేక శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్‌ను మెరుగుపరచడం వంటివి విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని అన్నారు. రాబోవు 2025- 2026 లో 100శాతం ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత వైపుగా ప్రయాణం చేస్తున్నామని తెలిపారు.